ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

మే 31, 2009

39298



ప్రపంచ పీఠభూమి ప్రగతి గీతి

హ్యాపీబర్త్‌డే

(2009 మే 31 నుంచి
2009 జూన్ 6 వరకు)

రిషిత
7సం॥, మే-2002
రాధ-సుధాకర్‌రావు
కోవూరు-నెల్లూరు

ఎం. భారత్ వికాస్(విక్కి)
5సం॥, జూన్-6
అమల-శ్రీనివాస్
యనమలకుదురు-విజయవాడ

పి. నిఖిత్‌బాబు
4సం॥, జూన్-1
దానమ్మ-నరసింహారావు
పొదిలి-ప్రకాశం

డి. రాం వినీత్
1సం॥, జూన్-4
శ్రీలత-రాజు
విశాఖపట్నం

ఎన్. సమరసింహారెడ్డి
7సం॥, మే-2002
నీలిమారెడ్డి-భీమార్జున్‌రెడ్డి
విద్యానగర్-నల్లగొండ

పి. ఫరీదాఖాన్
2సం॥, మే-2007
ఫాతిమాబీ-మహమ్మద్ కాశీం
ఒర్వకల్లు-కర్నూలు

లక్ష్మిశ్రీనివాస్
2సం॥, మే-2007
శైలజ-నాగేశ్వరరావు
నెల్లూరు

ఎన్. హరీష్ కుమార్
9సం॥, జూన్-4
అనురాధ-గోపాల్
మారుతినగర్-హైదరాబాద్

కె. తరుణ్
6సం॥, మే-2003
నాగమణి-గణేష్
కాసులూరు-తూ॥గో

టి. భార్గవి
4సం॥,జూన్-2
జ్యోతి-సత్యనారాయణ
విద్యానగర్-కరీంనగర్

సిహెచ్. రేవంత్(పండు)
8సం॥, జూన్-6
కవిత-రవికుమార్
గోవిందాపురం-ఖమ్మం

ఎ. కౌశిక్(బమ్మి)
1సం॥, జూన్-6
రాజ రాజేశ్వరి-సురేష్
నర్సంపేట-వరంగల్

ఎన్. నిఖిల్
1సం॥, జూన్-4
మౌనిక-పాండురంగయ్య
జడ్చర్ల-మ॥నగర్

జి. అక్షయ(అక్షిత)
2సం॥, మే-2007
రాణి-నాగేశ్వరరావు
వెంకటాపురం-ఖమ్మం

ఎ.ప్రణయ్ కుమార్ (చింటు),
ఎ.యశ్వంత్ (నాని)
8 సం॥లు, మే- 31 (4 సం॥లు)
ఎ.రాజేశ్వరి - ఎ.వెంకటేష్
వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు జిల్లా.

మనలో మాట

ప్రమాణ పరమార్థం

మనిషి మాటివ్వడం మొదలైనప్పుడే- 'చెయ్యివ్వడం' కూడా ఆరంభమై ఉంటుంది. అందుకనే 'ప్రమాణం' అవసరం పుట్టుకొచ్చింది. ప్రమాణం చేస్తే దానిని కచ్చితంగా పాటించి తీరాల్సిందే! పదవి పోయినా, ప్రాణం పోయినా సరే... ప్రమాణం తప్పటానికి వీల్లేదు. ప్రమాణానికి అంత ప్రాధాన్యం ఉంది కాబట్టే- మన మంత్రులు కొలువు తీరే వేళ ప్రమాణ స్వీకారం అనే సాంప్రదాయం కొనసాగుతోంది!

సత్తెకాలంలో ఇలాంటి ప్రమాణాలు లేవు. మాటంటే మాటే! కష్టమైనా, నష్టమైనా ఇచ్చిన మాటకు కట్టుబడాల్సిందే! అలాంటి కాలంలోనే...

దశరథుడు కైకకు ఇచ్చిన మాటకోసం కొడుకును అడవికి పంపాడు.

రాముడు తండ్రి మాట జవ దాటకుండా కానలకేగాడు.

కర్ణుడు దుర్యోధనుడికి ఇచ్చిన మాటకోసం కడదాకా అతడి పక్షాన నిలిచాడు.

హరిశ్చంద్రుడు మాటమీద నిలబడ్డం కోసం ఆలుబిడ్డలను అమ్ముకున్నాడు.

ఇన్ని కష్టాలెందుకనో ఏమో.. తరువాత తరువాత మాటమీద నిలబడడం తగ్గింది. ఏది 'లాభమైతే' దాని మీద నిలబడడం పెరిగింది. బహుశా ఈ నేపథ్యంలోంచే 'ప్రమాణం' ఆవిర్భవించి ఉంటుంది.

మాటకు కట్టుబడి ఉండాలనేది ప్రమాణం పరమార్థం. కానీ, అందరికీ మాటివ్వడం, దానికి కట్టుబడి ఉండడం అయ్యే పని కాదు. అందుకనే నాయకులు అవసరార్థం ఇచ్చే మాటకు 'హామీ' అని పేరు పెట్టారు. సగటు జనానికి హామీలు మాత్రమే ఇచ్చి, మాట తప్పడంనుంచి తప్పించుకున్నారు. ఇక నిలబెట్టుకునే మాట ఎవరికి పడితే వారికి ఇస్తారా? భార్యాబిడ్డలకో బామ్మర్దులకో, బంధుమిత్రులకో భాగస్వాములకో- తప్ప! వారికిచ్చే మాటను ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పరు. మడం తిప్పరు. *నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు* అన్న స్టైల్లో కచ్చితంగా అమలు చేస్తారు!

కుర్చీ ఎక్కేముందు మన నేతలు చేసే ప్రమాణాలకు దేవుడో, అంతరాత్మో సాక్షి కావడం ఆనవాయితీ! మాట తప్పితే ఆ సాక్షులకు ద్రోహం చేసినట్టు లెక్క! కానీ, అలాంటి ఆస్కారం ఏమాత్రమూ లేదు. ఎందుకంటే- పదవి రావాలని, పైపైకి ఎదగాలని దేవుడితో ముందుగానే పవర్ ఫిక్సింగ్ జరిగి ఉంటుంది. కాబట్టి- 'ఎదుగుదల' దేవుడి ఆశీర్వాదంగా భావిస్తారు. కుర్చీ ఎక్కాక వాళ్లేం చేయాలనుకున్నదీ వాళ్ల అంతరాత్మకు తెలిసిందే! సో... వినిపించే ప్రమాణానికీ, ఆచరించే విధానానికీ కనిపించనంత అగాధం ఉంటుంది.

కానీ, ప్రమాణం పరమార్థం ఏదైనా పాలన, ప్రవర్తన జనం సాక్షిగా ఉండాలి. లేదంటే- జనం వారిని నడిరోడ్డుపై నిలబెడతారు.

★

కథా నిలయం
శ్రీకాకుళం

ఈ సంచికలో...

టపా	...	2
స్ఫూర్తి	...	4
ఆరోగ్యం	...	8
బాల నేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14
విజ్ఞాన వీచిక	...	18
రుచి	...	19
క్రైమ్‌కథ	...	20
కవిత్వమ్	...	21
కొత్త పుస్తకాలు	...	24

ఇంకా...

సీరియల్ ... 6
గని

తమాషాగా ... 9
భౌ భౌ సఫారీ

కథ ... 10
మూడోతరం

చూద్దామా ... 22
ప్రకృతి ఒడి
పరిశోధనా బడి



నిప్పు నిజం బాగుంది

'నిప్పు నిజం' సంపాదకీయం బాగుంది. ప్రచండ నేపాల్ సంక్షోభం ప్రచండంగా ఉంది. సకల మతాలకు పవిత్ర క్షేత్రమైన రాజగిరి దర్శన కేంద్రమే. టోపీని పెట్టుకుంటే ఏదో కొత్తదనం కనబడుతోంది. ఎండాకాలం చల్లదనానికి రకరకాల కూలర్లు కావాల్సిందే. సీతాకోక చిలుక రంగుల హంగులు బాగున్నాయి. ఈ వారం వంటకాలు బాగున్నాయి.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

దాచుకోదగ్గ కవిత

మే 17 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో వచ్చిన 'ఒక పూట బాపు(నాన్న)తో...' కవిత చాలా చాలా నచ్చింది. ఇందులో నేటి రైతుల పరిస్థితిని చాలా చక్కగా వర్ణించారు. కవిత చదువుతుంటే మనసు ఉద్వేగంతో నిండిపోయింది. రైతుల కన్నీటి చుక్కలకు ఎండిన పంట పొలాలు, రైతు ఆత్మహత్యలు, కరెంటుకోత, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి విషయాలు చక్కగా వివరించారు. నేటి రైతు పరిస్థితికి అద్దం పడుతుంది ఈకవిత. రచయిత వడ్లకొండ భాస్కర్ గారికి, ప్రచురించినందుకు ప్రజాశక్తికి అభినందనలు. దాచుకోదగ్గ కవిత ఇది.

వి.ఎల్.పి స్వామి, కామారెడ్డి.

నిజంగానే 'వావ్...'

మే 17 నాటి స్నేహ సంచికలో అట్టమీది కథగా నేపాల్ సంక్షోభం గురించి వివరణాత్మక రచన అందించారు. రంగు రంగుల సీతాకోక చిలుకల అందాలు ప్రకృతి మనకిచ్చిన వరాల మూటలు. నిజంగానే ఈ సీతాకోక చిలుకలు 'వావ్... ఎన్ని రంగులో?!' అనేలా వున్నాయి. మూర్తిగారి రియాక్షన్ కథ బాగుంది. ఆరోగ్యం వైద్యపర అంశాలతో మమ్మల్ని ఆకట్టుకుంటున్నది. సలహాలు శీర్షిక ద్వారా న్యాయ పరమైన సందేహాలు నివృత్తి చేస్తున్న నరసింహారావు గారికి ధన్యవాదాలు. బాల నేస్తాలులో నేర్చుకుందాం అంశం చాలా నచ్చింది. 'చూద్దామా' ద్వారా రాజగిరి విశేషాలు అవగతమయ్యాయి. రైతు హృదయ వేదనను, కర్షకుడి కష్టాల్ని తన కవితాక్షరాలలో నిక్షిప్తం చేసిన వడ్లకొండ భాస్కర్ గారికి అభినందనలు. ఆహారాన్ని కడిగి తింటున్న రేకూన్ ని చూసి మనుషులే నేర్చుకోవాలేమో! ఎన్నో గమ్మత్తైన అంశాల్ని అందిస్తున్న 'తెల్సా'కు థాంక్స్. మనలో మాట లో 'నిజం నిప్పు, నిప్పు నిజం' లాంటిదేనని మేమూ ఏకీభవిస్తున్నాం.

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

సవివరాలతో... 'నేపాల్ సంక్షోభం'

మే 17 ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ 'నేపాల్ సంక్షోభం' చాలా వివరంగా ఉంది. ప్రపంచంలో ఏకైక హిందూ రాజ్యంగా గుర్తింపు ఉన్న నేపాల్ చరిత్ర తెలుసుకున్నాం. నేపాల్‌లో తలెత్తిన తాజా సంక్షోభానికి గల కారణాలు తెలుసుకున్నాం. నేపాల్ చివరి రాజు జ్ఞానేంద్ర గురించి కూడా తెలుసుకున్నాం. నేపాల్‌లో మళ్లీ శాంతి నెలకొనాలని ఆశిద్దాం. 'తెల్సా'లో మొట్టమొదటి పోస్టుబాక్సు, అద్భుత మ్యూజియం విషయాలు తెలుసుకున్నాం.సీతాకోక చిలుకల రంగురంగుల రూపాలు చూసి ఆనందపడ్డాం. థాంక్స్ టు ప్రజాశక్తి.

పోలు స్వామి, సరంపల్లి.
నిజామాబాద్.



భిన్నమైన కథ 'రియాక్షన్'

ఈ ఆదివారం సంచికలో బి.ఆర్.సి మూర్తిగారి 'రియాక్షన్' కథ సూపర్. ఎక్కువ ఆంగ్ల పదాలున్నా కథలో కొత్తదనం ఉంది. అమెరికా కోడలు మానవత్వానికి విలువనిస్తుంది. మరో కోడలు డబ్బుకు ప్రాధాన్యతనిస్తుంది. తోటి మనిషికి సాయం చేయడానికి దేశం, మతం అడ్డుగోడలు కావని విపులీకరించారు రచయిత. ముగింపు బాగుంది. శృంగార కథలు ప్రచురించడం ద్వారా సర్క్యులేషన్ పెంచుకోవాలని చూసే ఈరోజుల్లో నీతి కథలను ప్రచురించి ప్రజాశక్తి అందుకు భిన్నమని నిరూపించుకుంది.

అబ్బరాజు విష్ణుప్రియ,
ఎర్ర మంజిల్ కాలనీ.



కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేవైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. ఆకర్షణీయమైన పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:
కథ శీర్షికకు, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

సమ్మర్ బంపర్ ఆఫర్ ! ఈ అవకాశం 2000 మందికే !

రోజుకు ఖర్చు
రూ.3/- లు !

ఇంగ్లీష్‌లో సులభంగా మాట్లాడండి !

రూ.610/- ల ఇంగ్లీష్ కోర్సు రూ.200/- లకే

మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	CD	ఇవన్నీ
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.100/-	రూ.200/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ రూ.130/-

డివిజన్-2 ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది.ఈ కోర్సు రూ.210/-

స్పోకెన్ ఇంగ్లీష్-CD నిత్య జీవితంలో అవసరమయ్యే వివిధ రకాల 30 సిచ్యుయేషన్స్ అందరికీ అర్థమయ్యేలా, ఇంగ్లీష్‌లో మాట్లాడాలనుకునే ప్రతి ఒక్కరికీ బాగా ఉపయోగపడే విధంగా సింపుల్ ఇంగ్లీష్‌లో ఈ CD వుంటుంది.

పూర్తి డబ్బు వాపస్

మీ డబ్బుకి 100% గ్యారంటీ. ఈ కోర్సు మీకు 100% సంతృప్తిని ఇస్తుంది. మనస్ఫూర్తిగా మీకీ కోర్సు నచ్చలేదని అనిపిస్తే, ఈ కోర్సు పుస్తకాలని బరబరా చింపేసి, ఆ ముక్కల్ని 15 రోజుల్లోపల మాకు తిప్పి పంపండి. మీ డబ్బుని (కేవలం పోస్టు ఖర్చులు మాత్రం మినహాయించి) మీకు ఎమ్.ఓ.చేస్తాం. ఇది మీ డబ్బుకి మేమిచ్చే గ్యారంటీ! మీరీ కోర్సులో చేరినందువల్ల లాభమేతప్ప ఎటువంటి నష్టములేదు. గిఫ్ట్ పుస్తకాల సైజు 9 cm X 11 cm లోనూ, కోర్స్ మెటీరియల్ సైజు 18cm x 24cm లోనూ ఉంటాయి. ఈ కోర్స్ తరువాత కూడా కొన్ని కోర్స్‌లు కలవు. వాటిని మీకు నియమిత నామ మాత్రపు ఫీజుతో పంపడం జరుగుతుంది.

ఈ కోర్స్ మొత్తం రెండు నెలలు.ఒక్కొక్క రోజుకు రూ 3/-ల ఖర్చు. మొత్తం సుమారుగా రూ200/- ల తోనే ఇంగ్లీష్ నేర్చుకోండి.

4 కోర్స్ గిఫ్ట్ పుస్తకాలు ఫ్రీ
(4 ఇన్ 1 పోకెట్ సైజులో)



(బొమ్మలో చూపిన ప్రకారం కాకుండా పోకెట్ సైజు పుస్తకాలే అని గమనించగలరు)

1. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
2. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ (ఇంగ్లీష్‌లో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
3. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
4. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ (ఆంగ్ల సమాన పదాలు & వ్యతిరేక పదాలు)

సమ్మర్ బంపర్ స్పెషల్ ఆఫర్ కూపన్

STUDENTS' ENGLISH INSTITUTE

4898-130

Post Bag No. 8569,
New No. 203,(C) Habibullah Road, T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.610/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు మరియు 4 ఉచిత పుస్తకాలు ,CD ఇవన్నీ కలిపి కేవలం రూ. 200/- లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్సును పంపుటకు వీలుపడదు)

Name: ....

Address: ....

....

....

.... Pincode: [ ]

- చుక్కా రామయ్య
విద్యావేత్త, ఎంఎల్‌సి



వివేచన లేకపోతే విమోచన లేదు



'అమ్మ' నవల నా జీవితంపై ఎన్నో విధాలుగా ప్రగాఢ ముద్ర వేసింది. సాయుధపోరాటం ఉధృతంగా జరుగుతున్న రోజుల్లో సుందరయ్యగారు 'అమ్మ' పుస్తకాన్నిచ్చి దానిని గ్రామంలో చదివి వినిపించమన్నప్పుడు - అందులోని రహస్యం నాకర్థం కాలేదు. కాని ఆ నవల వల్ల ఎంతోమంది ప్రభావితులైనారని చెప్పక తప్పదు.

పావెల్ తల్లి ఎలా ఉద్యమ జీవితం గడుపుతున్న కొడుకుని కాపాడుకునే ప్రయత్నం చేసిందో - అలాగే మా అమ్మ కూడా ఎన్నో కష్టనష్టాలకోర్చి నన్ను కాపాడింది. అన్నింటికి మించి విద్యావంతులైన వారే కాదు. నిరక్షరాస్యులైనవారు సైతం ఆ నవలను చదువుతున్నప్పుడు విని ప్రభావితులై ఉద్యమంలోకి వచ్చారు. అంతేకాదు. వివేచన లేకపోతే విమోచన లేదన్న నవలలోని ప్రధాన సూత్రాన్ని గ్రహించి పోరాటంలోకి దూకారు. అలా ఉద్యమం పట్ల- ఉద్యమ జీవితం పట్ల నాలో నిబద్ధతను, నిమగ్నతను పెంచిన విశిష్ట నవల. ప్రపంచీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలోకి ప్రజాశ్రేణుల్ని కదిలించడానికి కూడా - 'అమ్మ' నవల స్ఫూర్తినిస్తుందని విశ్వసిస్తున్నాను. అమ్మ నవల వచ్చి నూరేళ్లు కావస్తున్నా మరో వెయ్యేళ్ళదాకా అది వెలుగును ప్రసరిస్తూనే ఉంటుంది.

సమాజము-సాహిత్యము, సాహిత్యము-సమాజం రెండూ అవినాభావసంబంధం కలిగినట్టివి. స్థూలంగా సాహిత్యంలో నాకు రెండు ప్రధాన ధోరణులు కనబడతాయి. ఒకటి సంప్రదాయ సాహిత్యం. రెండవది అభ్యుదయ సాహిత్యం. సంప్రదాయ సాహిత్యమంతా గతవైభవ స్మరణకు వేదికగా నిలిస్తే అభ్యుదయ సాహిత్యం సమాజానికి దివిటీగా నిలుస్తుంది. అంతేకాదు సామాజిక చైతన్యానికి అది తోడ్పడుతుంది. సాహిత్యంలో ఉన్న వివిధ ప్రక్రియల్లో దేని విశిష్టత దానిదే అయినా ప్రధానంగా మనిషి జీవితాన్ని కానివ్వండి... లేదా సమాజ పరిణామాల్ని కానివ్వండి విస్తృతంగా చర్చించడానికి విశ్లేషించడానికి ఉపయోగపడేది నవల. దీని కాన్వాసు పెద్దది.

ప్రపంచ సాహిత్యంలో రష్యన్ సాహిత్యానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. బానిస జాతుల విముక్తికి స్వతంత్ర పోరాటాలకు, వెట్టి చాకిరి నిర్మూలనకు, కార్మిక -కర్షక వర్గాల సంపద చైతన్యానికి అది అందించిన తోడ్పాటు చారిత్రాత్మకమైనది.

అలా ప్రపంచ సాహిత్యంలో ఒక విశిష్ట ముద్ర వేసిన నవల మక్సీమ్ గోర్కీ రాసిన 'అమ్మ'. ఈ నవల ప్రభావం ప్రపంచదేశాలను కదిలించింది. పీడిత వర్గాల్లో చైతన్యాన్ని రగిలించి, ఫ్యూడల్ శక్తులు చేస్తున్న దోపిడి, రాపిడి నుంచి విముక్తి కలిగించింది. గనిలో, పనిలో, కార్ఖానాల్లో నలిగిపోతున్న యంత్ర భూతాల కోరలు తోముతున్న శ్రామిక వర్గానికి ఆ వర్గ చైతన్యానికి, ప్రతిఘటనకు ప్రతీక 'అమ్మ'.

మన దగ్గర ఆంధ్రమహాసభ- మితవాద భావాల నుంచి... భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అన్న అతివాదంవైపు మలుపు తిరగడానికి కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన చైతన్యంతో పాటు అందులో భాగంగా వచ్చిన విప్లవ సాహిత్యం ముఖ్యంగా 'అమ్మ' నవల ప్రభావం గాఢంగా ఉంది. కారణం దేశాలు, ప్రాంతాలు వేరైనా దోపిడి శక్తుల తీరు, స్వభావం ఒకే రకంగా ఉండడం. అలాగే ఆ పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించే శక్తుల చైతన్యంలోను అదే సాదృశ్యమైన పోలిక ఉండడం, ప్రధాన కారణం.

ఇక నవలలోని ప్రధాన అంశానికి వస్తే సాధారణంగా సగటు జీవులు -మామూలు పద్ధతిలో తమ పనిని తాము చేసుకుంటూ వెళ్ళాలనుకుంటారు. మార్పును, కొత్తను అంత త్వరగా ఆహ్వానించరు. కనుక అక్కడ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు కూడా "ఏదైనా మార్పు వస్తే కష్టాలు మరింత ఎక్కువ అవుతాయని భావిస్తారు". ఇది రచయిత సగటు మనుషుల మనస్తత్వాన్ని చక్కగా గుర్తించారనడానికి

నిదర్శనం.

పావెల్ తండ్రి పచ్చి తాగుబోతు. దానితో అతను ఫ్యాక్టరీకి వెళ్ళకపోవడం-ఇంటికి రోజూ తాగి రావడం- భార్యను కొట్టడం జరిగేవి. అయితే తన భర్త చనిపోయిన కొద్దిరోజులకే కొడుకు పావెల్ కూడా తాగి ఇంటికి వస్తాడు. అప్పుడు తల్లి "మీ నాయన మీ ఇద్దరికి చాలినదానికి మించి తాగేశాడు. నన్నాయన నానా హింసలు పెట్టాడు. నామీద నీకైనా కాస్త జాలి కలగడం లేదురా?" అన్నప్పుడు ఆ దురభ్యాసం వల్ల కార్మిక కుటుంబాల్లో చోటు చేసుకున్న దైన్యం అర్థమవుతుంది. రచయిత ఇక్కడ తల్లి స్వభావాన్ని మూడు ముక్కల్లో చెప్పాడు. దానిని బట్టి ఆమె వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవచ్చు. 'మూర్తీభవించిన సౌమ్యత, విషాదం, అణకువ' అన్నాడు.

అలాగే కూలీజనం బాగా చదువుకుంటే తమ జీవితాలు ఎందుకు ఇంత భారంగా గడుస్తున్నాయో గుర్తించడానికి వీలుంటుందని వాళ్ళకు చదువు అందించే చైతన్యాన్ని గురించి రచయిత తెలిపాడు.

పావెల్ కార్మిక వర్గాన్ని సంఘటిత పరచడంతో అంతవరకు బీరాలు పలికిన డైరెక్టర్ చివరకు దిక్కులేక తాను జారీ చేసిన ఉత్తర్వును రద్దు చేస్తాడు. పాలకవర్గాలెప్పుడైనా కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు అందుకు విరుగుడు మందు శ్రామిక, కార్మిక వర్గం సంఘటిత మవ్వడమేనని ప్రబోధిస్తాడు.

అలాగే సంఘటిత ఉద్యమాల్లో చేరే కార్మిక వర్గంలో కొంతమంది స్వభావాన్ని గూర్చి వివరిస్తూ "వీళ్ళచేత సమ్మె చేయించడం మనవల్లకాదు. వీరు ఆశాపరులే కానీ పిరికిపందలు " అంటాడు.

పాలక వర్గాలు ఈ బలహీనతనే ఆధారం చేసుకొని తమ పబ్బం గడుపుకుంటాయని పరోక్షంగా హెచ్చరిస్తాడు.

ఉపాధ్యాయిని తండ్రి ధనవంతుడు. ఆమె కార్మికోద్యమంలో చేరడంతో తండ్రి ఆమెను ఇంట్లో నుండి వెళ్ళగొట్టాడు. ఒక లక్ష్యంతో పని చేస్తున్నప్పుడు- ఆ ఉద్యమంతో మమేకమైనవారు మాత్రమే కాక- ఆ ఉద్యమాభిమానులు, సానుభూతిపరులు కూడా ఎన్నో ఇక్కట్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆనాడు తెలంగాణ సాయుధపోరాటంలోను నేటి ప్రజా ఉద్యమంలోను - వాళ్ళపైన కంటె -వాళ్ళ సానుభూతి పరులైన వారిమీద - ఎక్కువ వత్తిడి, తీవ్రత ఉంటుందన్న వాస్తవం ఈ సంఘటన వల్ల తెలుస్తుంది. వాటన్నింటిని ఎదుర్కొనే ధైర్యసాహసాలు అవసరమని ఉద్యమ జీవితం- సానుభూతి అంటే పూలబాట కాదని అది ముళ్ళబాటని - పరోక్షంగా తెలియజెప్పాడు.

తన కుమారుడు పావెల్ జైలుకెళ్ళిన విషయాన్ని తలచుకుంటూ తల్లి బాధపడుతుంటే యెగోర్ వచ్చి "కొడుకు కోసం అంతగా బెంగపెట్టుకోకండి. నేను మూడుసార్లు జైలుకెళ్ళి వచ్చాను. ప్రతిసారీ కూడా హృదయానికీ మనస్సుకూ చాలా లాభమే కలిగింది" అంటాడు.

నా జీవితంలో కూడా అదే జరిగింది. నిజామాబాద్, ఔరంగాబాద్ జైళ్ళలో కాలం గడిపినపుడు వయసులో నా కంటే పెద్దవారైన త్యాగమూర్తులను, దేశభక్తులను కలుసుకోవడమే కాకుండా వారి అనుభవాలను, ఆలోచనలను గ్రహించే వీలు కలిగింది. అలాగే నా ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునే వీలు చిక్కింది. అన్నింటికి మించి నిజాం విముక్తి పోరాటంలో మరింత పట్టుదలతో పనిచేయాలనే దృఢ సంకల్పం పెరిగింది. ఆ రకంగా నా జీవితంలో జైలు కూడా ఒక పాఠశాలగా మారింది.

ఇలా 'అమ్మ' నవల నా జీవితంపై ఎన్నో విధాలుగా ప్రగాఢ ముద్ర వేసింది. సాయుధపోరాటం ఉధృతంగా జరుగుతున్న రోజుల్లో సుందరయ్యగారు 'అమ్మ' పుస్తకాన్నిచ్చి దానిని గ్రామంలో చదివి వినిపించమన్నప్పుడు - అందులోని రహస్యం నాకర్థం కాలేదు. కాని ఆ నవల వల్ల ఎంతోమంది ప్రభావితులైనారని చెప్పక తప్పదు.

పావెల్ తల్లి ఎలా ఉద్యమ జీవితం గడుపుతున్న కొడుకుని కాపాడుకునే ప్రయత్నం చేసిందో -అలాగే మా అమ్మ కూడా ఎన్నో కష్టనష్టాలకోర్చి నన్ను కాపాడింది. అన్నింటికి మించి విద్యావంతులైన వారే కాదు. నిరక్షరాస్యులైనవారు సైతం ఆ నవలను చదువుతున్నప్పుడు విని ప్రభావితులై ఉద్యమంలోకి వచ్చారు. అంతేకాదు. వివేచన లేకపోతే విమోచన లేదన్న నవలలోని ప్రధాన సూత్రాన్ని గ్రహించి పోరాటంలోకి దూకారు. అలా ఉద్యమం పట్ల- ఉద్యమ జీవితం పట్ల నాలో నిబద్ధతను, నిమగ్నతను పెంచిన విశిష్ట నవల. ప్రపంచీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలోకి ప్రజాశ్రేణుల్ని కదిలించడానికి కూడా - 'అమ్మ' నవల స్ఫూర్తినిస్తుందని విశ్వసిస్తున్నాను. అమ్మ నవల వచ్చి నూరేళ్ల కావస్తున్నా మరో వెయ్యేళ్ళదాకా అది వెలుగును ప్రసరిస్తూనే ఉంటుంది.

★



తన కుమారుడు పావెల్ జైలుకెళ్ళిన విషయాన్ని తలచుకుంటూ తల్లి బాధపడుతుంటే యెగోర్ వచ్చి "కొడుకు కోసం అంతగా బెంగపెట్టుకోకండి. నేను మూడుసార్లు జైలుకెళ్ళి వచ్చాను. ప్రతిసారీ కూడా హృదయానికీ మనస్సుకూ చాలా లాభమే కలిగింది" అంటాడు.

నా జీవితంలో కూడా అదే జరిగింది. నిజామాబాద్, ఔరంగాబాద్ జైళ్ళలో కాలం గడిపినపుడు వయసులో నా కంటే పెద్దవారైన త్యాగమూర్తులను, దేశభక్తులను కలుసుకోవడమే కాకుండా వారి అనుభవాలను, ఆలోచనలను గ్రహించే వీలు కలిగింది. అలాగే నా ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునే వీలు చిక్కింది. అన్నింటికి మించి నిజాం విముక్తి పోరాటంలో మరింత పట్టుదలతో పనిచేయాలనే దృఢ సంకల్పం పెరిగింది. ఆ రకంగా నా జీవితంలో జైలు కూడా ఒక పాఠశాలగా మారింది.

సీరియల్

<u>జరిగినకథ:</u>

తివారీ దంపతుల కుమార్తె నిశ్చితార్థం ఘనంగా జరుగుతుంది. ఆ శుభకార్యం డబ్బున్న వాళ్ల మధ్య జరగడం తివారీ భార్యకు పెద్దగా నచ్చదుగానీ పైకి నవ్వుతూ వుంటుంది. పెళ్లి ముహూర్తం దగ్గర పడ్డాక ఇరువైపుల బంధుమిత్రులను పిలుస్తారు. లగ్న పత్రికకు ఆహ్వానించలేకపోయినందుకు విచారం నటిస్తారు. కానీ శకుంతలాదేవికి మాత్రం లోలోపల చెప్పలేనంత బాధ వుంటుంది. తీరా పెళ్లి నాటికి ఆమె అవన్నీ మర్చిపోతుంది. తమ అంతస్తు పెరగడం, చుట్టూ ఎవరూ చేయలేనంత గొప్పగా తమ కుమార్తె పెళ్లి చేస్తుండడం ఆమెకు చాలా సంతోషాన్నిస్తుంది. చూస్తుండగానే ముహూర్తం దగ్గర పడుతుంది. ఆ తర్వాత...

తమిళ మూలం : కే. చిన్నప్పభారతి

అనువాదం : వి. వెంకటేశ్వర

(తొమ్మిదవ భాగం)

హడావుడి, ఆర్భాటమూ నిండిన పగలు, ప్రకృతి ఆలపించే మౌనగీతం లాంటి సాయంత్రానికి దారి విడిచింది. చెట్లుగా, వాగులుగా ఇంకా రకరకాలుగా దర్శనమిస్తున్నాయి మేఘశకలాలు. రేయి ఒడిలో తలపెట్టి నిద్రించడానికి తయారవుతున్నాడు సూర్యుడు. చేయి తిరిగిన చిత్రకారుడి కల్పనాశక్తికి సైతం పట్టుబడని సృష్టి సౌందర్యం ఎల్లెడలా పరుచుకొంటోంది.

గోధూళి వేళ, గోధూళివేళ గడిచిన తరువాతే వివాహానికి శుభలగ్నం ఒనగూరుతుందని బెంగాల్ ప్రజల నమ్మకం. అందువల్ల పెళ్ళిళ్లు రాత్రిపూటే జరుగుతాయి. రాత్రిపూట ఏ సమయానికి మంచి లగ్నం వస్తుందో దాన్నే వివాహలగ్నంగా భావిస్తారు. తివారీ కూతురి పెళ్లికి ముహూర్త సమయం రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజాము ఒంటిగంట వరకు.

పెళ్లికూతురు తరుపువాళ్ళు మగ పెళ్లి వారిని ఉచిత మర్యాదలతో స్వాగతించారు. ఎవర్ని ఎలా గౌరవించాలి, ఎలాంటి విందు ఏర్పాటు చేయాలి, ఎలాంటి బట్టలు పెట్టాలి వంటి విషయాల్లో తగు జాగ్రత్త తీసుకొన్నారు. అతిథి మర్యాదల్లో కొద్దిపాటి లోపం ఉన్నట్లు అనిపించినా, వివాహ మహోత్సవం అని కూడా చూడకుండా పెద్దఎత్తున గొడవ పెడతారు మగపెళ్లివారు. అల్లరి చేయాలనే దురుద్దేశ్యంతోనే కొందరు పెద్దమనుషులు సపర్యల్లో ఏదైనా లోటు కనిపించకపోతుందా అని వెయ్యికళ్ళతో ఎదురుచూస్తుంటారు.

చాలా కాలంగా కలుసుకోని బంధుమిత్రులు పరసరస్పరం కలుసుకోవడానికి పెళ్లివేడుక చక్కని అవకాశం కల్పిస్తుంది. భోజనం చేస్తూనూ, భోజనాలయ్యాక అక్కడక్కడా బృందాలు బృందాలుగా కూచునీ వాళ్లంతా తమ క్షేమం గురించీ, ఉద్యోగవ్యాపారాది విషయాల గురించీ చర్చించుకొంటున్నారు. గొప్పగా పెళ్లి జరుగుతుండడాన్ని చూసి ఓర్చలేని అసూయాపరులు కొందరు భోజనం బాగా లేదనో, తమకు సరైన గౌరవం దక్కలేదనో రుసరుసలాడుతున్నారు. పరస్పర పరిచయం లేని పిల్లలు మొదట కొంత తటపటాయించినా, పరిచయాలు ఏర్పడిన వెంటనే చిరకాల మిత్రుల్లా కలిసిపోయి ఆటపాటలతో సందడి చేస్తున్నారు.

మరోవైపు పురోహితులు సంస్కృత మంత్రాలు వల్లిస్తూ హోమం చేస్తున్నారు. పెళ్లికూతుర్ని 'చేలి' అనబడే ఎరుపురంగు చీర ధరింపజేసి, గోంటా(ముసుగు) తొడిగి, ఆటపట్టిస్తున్నారు స్నేహితురాళ్లు. అలంకరణ పూర్తికాగానే, పెళ్లికూతుర్ని ఆమె బంధువులు ఒక పెద్ద పీటమీద కూచుండబెట్టి, అలాగే మోసుకొని హోమగుండం చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణలు చేశారు (దీన్ని 'సర్వాత్' అంటారు).

తరువాత 'శుభదృష్టి' అనే తంతు నిర్వహించారు (పెళ్లికొడుకు పెళ్లికూతురి ముసుగు తొలగించి, ఆమెను చూడడాన్ని శుభదృష్టి అంటారు). పెళ్లి కూతుర్ని పెళ్లికొడుకు మొదటిసారి ఇప్పుడే చూస్తున్నాడని సాంప్రదాయిక భావన.)

శుభదృష్టి పూర్తయ్యాక, వాళ్ళిద్దరూ దండలు మార్చుకొన్నారు. తర్వాత పెళ్లి కొడుకు పెళ్లికూతురి తలపాపిట సింధూరం ఉంచాడు. మరో వివాహ చిహ్నమైన శంఖా (ఇనుప వలయంతో కూడిన శంకుగాజులు) తొడిగాడు. ముత్తైదువలూ, కన్నెపిల్లలూ, 'ఉలు ఉలు' అంటూ ఒక్కపెట్టున ఘోషించారు. కొందరు శంఖనాదం చేశారు. తర్వాత 'సప్తపది' జరిగింది. ఓ అమ్మాయినీ, ఓ అబ్బాయినీ ఆలుమగలుగా కలిపే అన్ని క్రతువులూ పూర్తయ్యాయి. ఒకరికొకరు పరిచయం లేని ఆ ఇద్దరి మధ్యా బెరుకుతునాన్ని పోగొట్టి, వాళ్ళు సహజంగా మాట్లాడుకోవడం కోసం హాస్యసంభాషణలోనూ, ఆటపాటల్లోనూ నిమగ్నులయ్యారు స్నేహితురాళ్లు.

ఆ పై 'లాజ'హోమం పూర్తయింది.

అర్థరాత్రి ఒంటిగంటకు బంధుమిత్రుల సమక్షంలో వాళ్ళిద్దరూ దంపతులయ్యారు. ఇంకా ఆచారాలు పాటించాల్సి ఉంది. ఆరోజంతా వాళ్ళిద్దరూ ఉపవాసం ఉండాలి. వాళ్లను 'వాసర్‌ఘర్' అనబడే దంపతుల గదిలోకి పంపారు పెద్దలు. కన్నెపిల్లలు ఆ గదిలోకి చొరబడి వాళ్లను అల్లరి పట్టిస్తూ, వాళ్ళ బిడియాన్ని పోగొడుతున్నారు.



తెల్లవారింది. రాత్రి ఇద్దరికీ నిద్రలేదు. చల్లగా వీస్తోన్న పొద్దుటిగాల్లో ఇంటిచుట్టూ ఉన్న తోటలోని పూల సువాసన గుబాళ్ళిస్తోంది. ఆ తడిగాలి సోకి, నిద్రలేమి తాలూకు అలసట మాయమ[illegible]తోంది. నూతన దంపతులు

ఏకాంతాన్ని కోరుకొంటున్నారు. అయితే సంప్రదాయం దాన్ని అనుమతించదు. వివాహం జరిగిన రోజుకి మరుసటి రోజును 'పాసిబియే' అంటారు. అంటే 'పాతబడిన పెళ్లి' అని అర్థం. ఆ రోజు కూడా నూతన దంపతులు చుట్టూ స్త్రీలు గుమిగూడి వాళ్లను ఆటపట్టిస్తుంటారు. దీనికి 'స్త్రీ ఆచార' అని పేరు. పుట్టింటిని వదిలిపెట్టి అత్తగారింట్లోకి మొదటిసారి అడుగు పెడుతున్న స్త్రీకి బిడియాన్ని పోగొట్టి, ఆమె కొత్త వాతావరణానికి త్వరగా సర్దుకుపోయేలా చేయడమే ఆ ఆచారాల ఉద్దేశ్యం. ఇవి ఆలుమగల మధ్య అన్యోన్యత పెరగడానికి దోహదపడతాయి.

చీకటి పడేలోపు పెళ్ళాన్ని తన ఇంటికి తీసుకువెళతాడు పెళ్లికొడుకు. అమ్మాయి, అక్కగానీ, చెల్లిగానీ తోడు వెళతారు. ఆ రాత్రిని 'కాళరాత్రి' అని పిలుస్తారు. భార్యాభర్తలు కలవడానికి వీల్లేదు. అందుకనే అక్కగానీ, చెల్లిగానీ తోడు వెళ్ళడం!

మరుసటి రోజు పెళ్లికొడుకు ఇంట్లో విందుభోజనం ఏర్పాటు చేశారు. పెళ్లికూతురు ఇంట్లో పెళ్లి జరగడం వల్ల పెళ్లి కొడుకు తరపున కొంతమంది బంధుమిత్రులు మాత్రమే హాజరయి ఉంటారు. కాబట్టి, విందు ఏర్పాటు చేసి అందర్నీ ఆహ్వానిస్తారు. ఈ విందుకు 'పౌబాత్' అని పేరు. పెళ్లికూతురి తరపున ఆమె తల్లిదండ్రులు దగ్గరి బంధువుల్నీ మాత్రమే ఆహ్వానిస్తారు. ఈ విందులో పెళ్లి కూతురు స్వయంగా వడ్డించాలి. ఆమెను అత్తగారింటివాళ్ళు తమదానిగా స్వీకరించారని దీని భావం. ఎక్కడో పుట్టి, పెరిగిన వ్యక్తి ఇక నుంచీ ఆ ఇంట్లో జరిగే శుభాశుభ కార్యాలన్నింటిలోనూ భాగస్వామి. ఆ ఇంట్లో నివసించడానికీ, గలగలా నవ్వడానికీ, కన్నీళ్ళు కార్చడానికీ, కోపగించుకోవడానికీ, అన్నింటికీ హక్కుదారు. ఆ కుటుంబంతో ఆమెకున్న బంధం ఏదో రూపంలో ప్రకటితమవుతుంది.

ఈ రేయి 'పూల్‌సజ్జా' అనబడే పూలపాన్పు ఏర్పాటు చేస్తారు. అదే శోభనరాత్రి.

తర్వాతి రోజు నూతన దంపతులు అమ్మాయి ఇంటికి తిరిగి వెళ్తారు. దీన్ని 'ద్విరాగమన్' (అంటే అమ్మాయి ఇంటికి రెండోసారి రావడం) అంటారు. ఈ విధంగా కొత్త సంబంధాలతో, సరికొత్త అనుబంధంతో వాళ్ళ జీవితాలు విశాలం కాసాగాయి.

7

గనిలో చనిపోయిన ఇద్దరు కార్మికుల్లో ఒకతని భార్య గర్భిణి. ఆమె తన చంటిబిడ్డను తీసుకొని పుట్టిల్లు చేరింది. మరొకామెకు బంధుమిత్రులెవరూ లేరు. ముగ్గురు చిన్నబిడ్డల తల్లి.

గని యాజమాన్యం ఆమె గురించి పట్టించుకోలేదు. కార్మికులు నిలదీసి అడిగే పరిస్థితిలో లేరు. నోరు తెరిస్తే కడుపుకు తాళం పడుతోంది. అందువల్ల వాళ్ళు తమ శక్తి మేరకు సాయం చేశారు. అయితే దాంతో ఎన్నిరోజులు గడుస్తాయి? కార్మికులు సానుభూతి చూపగలరు కానీ ఆకలిబాధ తీర్చలేరు.

అప్పు పుట్టే చోటల్లా అప్పు చేసింది. కుదువపెట్టదగిన వస్తువులన్నింటినీ కుదువపెట్టింది. కిరాణాకొట్టు వాడి అప్పు కూడా తీర్చలేని నిస్సహాయస్థితి. ఆతడు ఇకపై అప్పు లేదని చెప్పేశాడు. 'దేన్ని నమ్మి నీకు అప్పివ్వగలను?' అని అడిగాడు. ఇంట్లో సరుకులు నిండుకున్నాయి. డబ్బు లేకుండా దొరికేవి గాలీ, వెలుతురూ మాత్రమే. దొరుకుతున్న గాలితో ఊపిరి పీల్చుకోగలుగుతున్నా, కడుపుకు తిండి కావాలి కదా! పిల్లలకు వేణీళ్ళు తలా ఓ చెంబు ఇచ్చింది. బెల్లాన్ని చిన్నచిన్న ముక్కలు చేసి, ముగ్గురి చేతుల్లోనూ పెట్టింది. బెల్లం ముక్కలు నోట్లో వేసుకొని నీళ్ళు తాగమంది. కడుపులో సంకటం కాస్త తగ్గిందిగానీ, ఆకలీ, అలసట తీరదు కదా!

అడవిలో దొరికే ఆకులు, అలమలూ, దుంపలూ, వేళ్ళూ, కాయగూరలూ సేకరించి తిన్నారు. ఉచితంగా లభించే ప్రతిదాన్ని ఉపయోగించుకొన్నారు. ఏ పూటకాపూట నెట్టుకురాగలుగుతున్నారుగానీ శాశ్వత పరిష్కారమేదీ కనిపించడం లేదు.

దోమలబారి నుంచి తప్పించుకోవడానికి ఆపాదమస్తకం దుప్పటి కప్పుకొన్నట్టు, ఆకలి బారి నుంచి తప్పించుకోవడానికి మృత్యువును కప్పుకొవాలనుకొంది. దిక్కూమొక్కూ లేని వాళ్ళకు మృత్యుపథం సుపరిచితం కదా!

ఆమె నిశ్శబ్దంగా రోదించింది. దుఃఖభారంతో ఆమె గుండె బరువెక్కింది. సముద్రపు అలలు బండరాళ్ళను బలంగా మోదినట్టు, ఆమె అంతరంగ భావనలు వాస్తవికతను ఢీకొని చిట్లిపోతున్నాయి. ఆమె హృదయంలో ఎన్నెన్నో కలలూ, ఆశలూ గూడుకట్టుకొని ఉన్నాయన సంగతి ఎవరికి తెలుసు? ధనవంతులకు మాత్రమే కలలూ, ఆశలూ ఉండాలా? సుఖజీవితం వాళ్ళకు మాత్రమే ఇచ్చిన హక్కా? జీవితం గురించిన లేత తలపులు వాళ్ళకు మాత్రమే సొంతమా?

జీవించడం కోసం ఆమె తన మనసుతో ఎంతో తర్కించుకొంది. పిల్లల్ని ఎవరికైనా అమ్మేయడం, తానూ కూలిపని చేసైనా బతకడం...... ఇలా పరిపరి విధాలుగా ఆలోచించింది. అయితే మళ్ళీ నరకకూపంలో మగ్గవలసిందేనా? ఎంత ఆలోచించినా, ఆత్మగౌరవం నిలబెట్టుకొంటూ జీవించగల మార్గమేదీ కనిపించడంలేదు. ఇక ఆత్మహత్యే శరణ్యమని భావించింది.

గ్రామం నిర్మానుష్యంగానూ, ప్రశాంతంగానూ ఉంది. మబ్బు తెరలోంచి పల్చగా ప్రసరిస్తోన్న చంద్రకాంతిలో ఇళ్లన్నీ మునగదీసుకొని పడుకొన్న సోమరిపోతు కుక్కల్లా ఉన్నాయి. అటువంటి తరుణంలో ఆమె పిల్లలకు విషం ఇచ్చి తానూ తాగింది. నలుగురూ జీవనపోరాటం చాలించారు.

ఈ దుర్ఘటన కార్మికుల మధ్య భయాన్ని, అలజడినీ సృష్టించింది. ఇలాంటి దుర్ఘటన ఇంతకు మునుపెన్నడూ జరగలేదు. అభద్రతాభావం అందరికీ వెన్నులోంచి చలి పుట్టిస్తోంది. ప్రతి ఒక్కరూ తమ మెడమీద కత్తి వేలాడుతున్నట్టు భావించి, కృంగిపోయారు.

ఇంత జరిగినా యాజమాన్యం ఏ మాత్రం పట్టించుకోలేదు. ఆ పేదల శవాలు అంతిమ సంస్కారాలకైనా నోచుకోలేదు. వీధి కుక్కలు చనిపోతే, వాటిని దూరంగా తీసుకెళ్ళి పాతిపెట్టినట్టు ఆ శవాలను పాతిపెట్టారు కార్మికులు. అదికూడా గనిలో తమ పనికి అంతరాయం కలగకుండా.

మొదటిసారి కార్మికుల మనసుల్లో అసంతృప్తి రాజుకొంది. ప్రతి విషయాన్ని విధివ్రాతగా సరిపెట్టుకొనే వాళ్ళు ఇప్పుడు దేవుణ్ణి నిందించసాగారు. "దేవుడు కూడా బలవంతుల పక్షం వహిస్తాడు కాబోలు. వాళ్ళ కోరికలే తీరుస్తాడు కాబోలు" అనుకొన్నారు. ఒక్కొక్కరి మనస్సూ ఓ అగ్ని పర్వతంలా ఉంది.

ఒక రోజు షిప్టు ముగించి, బయటకు వస్తోన్న కార్మికులను ఆపి, వాళ్ళకు తమ పథకాలను వివరించాడు జనరల్ మేనేజర్. అంగీకరించని పక్షంలో, కంపెనీ ప్రయోజనాల రీత్యా గనులను తాత్కాలికంగా మూసివేయాల్సి ఉంటుందని చెప్పాడు. ఇలా అన్ని షిప్టుల వాళ్లకూ వివరించాడు.

గని కార్మికుల జీవితాలు నిస్సారంగా ఉంటాయి. శ్రమిస్తున్నప్పుడు మాత్రమే ఆ నిర్జీవ దేహాల్లో కాస్త కళా, కాంతీ కనిపిస్తాయి. బతుకు మీది తీపితో ఎలాగో రోజులు వెళ్లదీస్తారు. యాజమాన్యం తమ ముందుంచిన పథకం వాళ్ళ గుండెల్లో అల్లకల్లోలం రేపింది.

'ఇప్పుడేం చేయాలి?' అన్నదే వాళ్ళ ముందున్న సమస్య. యాజమాన్యం ప్రతిపాదించినట్టు, ఆహారానికి రేషన్ తీసుకొని, తమ జీతాన్ని మదుపు చేయనివ్వాలా? లేదా? గనిని తాత్కాలికంగా మూసివేయడానికి అంగీకరించాలా? జట్లుజట్లుగా గుమిగూడి చర్చించుకోవడంతో బాటు విడివిడిగానూ ఎవరికి వారు ఆలోచిస్తున్నారు.

(ఇంకావుంది)

పిల్లల్లో ఫ్లూ నివారణ ఎలా?

పిల్లలు బడి నుంచి ఇంటికి హోంవర్క్ మాత్రమే కాదు, అనారోగ్య హేతువులనూ వెంటతెచ్చుకునే అవకాశం ఉంది. కిక్కిరిసిన గదుల్లో పదుల సంఖ్యలో పిల్లలు గడపాల్సి వస్తుంది. అదే సమయంలో మరెన్నో వైరస్‌లు, బ్యాక్టీరియాలతో కూడా సహజీవనం చేయాల్సి వుంటుంది! దాంతో వారు తరచూ జలుబు, ఫ్లూ తదితరాలతో ఇళ్ళకు తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఫ్లూ జ్వరం పిల్లల్లో ముఖ్యంగా ఐదు నుంచి తొమ్మిదేళ్ళ మధ్య వయస్సు చిన్నారులకు అధికంగా సోకుతుంది. అసలు ఎలాంటి లక్షణాలుంటే ఫ్లూ అంటాం? వైద్యుల దగ్గరకు ఎప్పుడు వెళ్లాలి? దీనికి వాక్సిన్లు ఏమైనా వున్నాయా? వంటి వివరాలు ఈ వారం మీకోసం...

పిల్లలు అనారోగ్యానికి గురైనప్పుడు, వారు కాస్తంత ఊరట పొందేందుకు ఏదైనా చేసేందుకు తల్లిదండ్రులు సిద్ధంగా ఉంటారు. సాధ్యమైనంత త్వరగా వారు మళ్ళీ సాధారణ స్థితికి చేరుకోవాలని ఆశిస్తుంటారు. పిల్లలు ఫ్లూతో బాధపడుతున్నదీ లేనిదీ తెలుసుకోడానికి, ఒక వేళ ఉంటే, వారికి మీరు ఏ విధంగా తోడ్పడవచ్చో తెలుసుకోడానికి దిగువ పేర్కొన్న ప్రశ్నలు – జవాబులు ఉపకరిస్తాయి.

ఎలాంటి లక్షణాలుంటే ఫ్లూ ఉందేమోనని అనుమానించవచ్చు?

పిల్లలకు ఫ్లూ గనుక ఉంటే, అకస్మాత్తుగా వారు అనారోగ్యానికి గురి కావడాన్ని గుర్తించవచ్చు. తీవ్ర జ్వరం, వణుకు, బలహీనత, తలనొప్పులు, కీళ్ళు, కండరాల నొప్పులు వుంటాయి. గొంతు మంట, ఊపిరి పీల్చడంలో ఇబ్బంది ఉంటాయి. పొడిదగ్గు కూడా ఉండే అవకాశం ఉంది. కొంతమందికి వాంతులు, విరేచనాలు కూడా రావచ్చు. ఏమీ తినబుద్ధి కాదు. ఇతరత్రా సమస్యలేవీ లేకుండా ఈ అనారోగ్యం మూడు నుంచి వారం రోజుల పాటు కొనసాగవచ్చు. కొంత మంది పిల్లల్లో ఇది జ్వరంతో కూడిన సాధారణ గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌గా కన్పించవచ్చు.

ఎలాంటి లక్షణాలుంటే వైద్య సలహా తీసుకోవాలి ?

ఆరోగ్యం బాగా క్షీణిస్తుంటే, ఊపిరి పీల్చుకోవడానికి ఇబ్బంది పడుతుంటే, అన్నిటికీ చికాకు పడుతుంటే, మత్తుగా ఉంటే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. కఫం రంగులో తేడా ఉన్నా, ఎద భాగంలో నొప్పి ఉన్నా, ఎలాంటి మెరుగుదల లేకుండా 72 గంటలకు పైగా ఇవే లక్షణాలు కొనసాగుతున్నా కూడా డాక్టర్‌కు చూపించడం ఉత్తమం.

ఇప్పుడేం చేయాలి ?

పూర్తి విశ్రాంతి అవసరం. సమృద్ధిగా ద్రవపదార్థాలు ఇవ్వండి. తలనొప్పి, గొంతునొప్పి, ఒంటి నొప్పులకు డాక్టర్ సూచించిన నొప్పి నివారణులను (పెయిన్ కిల్లర్స్) వాడండి. శరీరం కోల్పోయిన నీటిని తిరిగి భర్తీ చేయడానికి ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) ప్యాకెట్లు వాడడం ఓ మంచి మార్గం. ఉప్పు, చక్కెర, మంచినీళ్ళు లేదా గంజి వాడి ఒఆర్ఎస్‌ను ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. పిల్లలు రోజువారీ పనులు చేసుకోడానికి ముందు వారు సంపూర్ణంగా కోలుకున్నారన్న అంశాన్ని నిర్ధారించుకోండి.



డాక్టర్ రాజన్న
చిన్న పిల్లల వైద్యనిపుణులు
శ్రీతేజ చిల్డ్రన్స్ క్లినిక్
కర్మన్‌ఘాట్, హైదరాబాద్.
ఫోన్ : 9490000488

జలుబు కాదు, ఫ్లూ అని ఎలా నిర్ధారించాలి?

జలుబు అనేది ఒక్కసారిగా వచ్చేది కాదు. రోజులపాటు కొద్దికొద్దిగా పెరుగుతూ, కొద్దిపాటి జ్వరంతో వచ్చేది. ఫ్లూతో బాధపడే పిల్లలు జ్వరంతో, నొప్పులతో బాధపడుతుంటారు. ఈ లక్షణాలన్నీ కూడా వేగంగా వృద్ధి చెందుతుంటాయి. జలుబు చేసినప్పుడు బలహీనత, నొప్పులు తక్కువ స్థాయిలోనే ఉంటాయి. ఫ్లూ జ్వరం గనుక వస్తే, ఇవి తీవ్ర స్థాయిలో ఉంటాయి. పడక మీది నుంచి లేవలేరు. జలుబు చేసినప్పుడు ముక్కు కారడం సాధారణమే అయినప్పటికీ, అది పిల్లల్లో ఏమన్నా తినాలన్న కోరికను చంపదు. ఫ్లూ విషయంలో అలా కాదు. ముక్కు కారడం తక్కువగానే ఉన్నా, ఆకలి అంతగా ఉండదు. జలుబు ఉన్నా, ఫ్లూ ఉన్నా పిల్లలు గొంతునొప్పి, దగ్గుతో బాధపడే అవకాశం ఉంది.

ఇన్‌ఫ్లుయెంజా వాక్సిన్ వేయించవచ్చా?

ఫ్లూ వాక్సిన్ వేయించడం పిల్లలందరికీ మంచిదే. ప్రత్యేకించి ఆరునెలల పైబడి, రెండేళ్ళ లోపు పిల్లలకు ఇది మంచిది. ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారికి, ఏవైనా వ్యాధులకు గురై (క్యాన్సర్ లేదా హెచ్ఐవికి గురైనందువల్ల) లేదా చికిత్స (ఓరల్ స్టెరాయిడ్స్ లేదా క్యాన్సర్) పొందుతూ రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారికి ఈ టీకాలు మంచివి. పిల్లలకు టీకా ఇప్పించే ముందు డాక్టర్‌ను సంప్రదించండి.

ఇన్‌ఫ్లుయెంజా టీకా ఒక్కసారి వేయిస్తే సరిపోతుందా?

గతంలో ఫ్లూ వచ్చినా లేదా ఫ్లూ వాక్సిన్ వేయించుకుని ఉన్నా ఏడాదికి ఒక్కసారి వేయిస్తే సరిపోతుంది. లేని పక్షంలో మొదటిసారిగా వేయిస్తున్నట్లయితే, తొమ్మిదేళ్ళ లోపు వారైతే, 4–6 వారాల మధ్యకాలంలో రెండు డోసులు వేయించాలి. ఇక ఆ తరువాత ఏడాదికి ఒక్కసారి వేయించవచ్చు (ఫ్లూ వ్యాపకశక్తి ఏటా మారుతుంది. అందువల్ల ఏటా వాక్సినేషన్ అవసరమవుతుంది).

★

తమాషా

భౌ భౌ సఫారీ

- అంజన.కె

'మీరు చూస్తున్నది 2020 న్యూస్ చానల్. నాపేరు ధనాధన్. ఇవాళ్టి హాట్ న్యూస్ వీధికుక్కల గురించేనంటే ముక్కున వేలేసుకుంటారేమో! ఇటీవల బెంగుళూరులో వీధికుక్కల బెడద అనూహ్యంగా పెరిగిపోయింది. రోడ్డు మీద ఎక్కడ కుక్క కనిపిస్తుందోనని జనాలు భయంభయంగా నడుస్తున్నారంటేనే సమస్య తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అదిగో కుక్క అంటే ఇదిగో తోక అనేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు అయితే రోడ్డుమీదకు రావడానికే భయపడుతున్నారు. ఇంతకీ వీధికుక్కల స్వైరవిహారానికి సంబంధించి అక్కడి ప్రజల మనోభావాలెలా వున్నాయో మా ప్రత్యేక ప్రతినిధి శునకారావ్‌నడిగి తెలుసుకుందాం.

హలో...శునకారావ్! మీరు బెంగుళూరులో వీధికుక్కల స్వైరవిహారాన్ని ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా వెళ్లారుకదా. ముందు మీరెలా వున్నారు? అక్కడ పరిస్థితి ఎలా వుంది?'

'హా...ధనాధన్! ఇప్పటి వరకు నేను సేఫ్‌గానే వున్నాను. కొన్ని రోడ్లు కర్ఫ్యూ విధించినట్లు నిర్మానుష్యంగా వున్నాయి. కుక్కలు మాత్రం రోడ్లమీద దర్జాగా తిరుగుతున్నాయి. కాకపోతే మనుషులే బిక్కుబిక్కుమంటూ వీధుల్లోకి వస్తున్నారు. వాటి బారి నుంచి తప్పించుకోవడానికి నానాపాట్లు పడుతున్నారు. మరీ ముఖ్యంగా పెళ్లికాని యువతీయువకులు హెల్మెట్లు వాడుతున్నారు. అలా కనీసం మొహంమీదైనా గాట్లు పడకుండా కాపాడుకోవడానికి వారు ఆతృత పడుతున్నారు ధనాధన్'

'శునకారావ్...అసలు కుక్కలు ఇలా రెచ్చిపోవడానికి కారణాలేమై వుంటాయి?'

'య్యా...ఆ విషయాన్ని తెలుసుకోవడానికే ప్రభుత్వం ద్విసభ్య కమిటీని వేసింది. కమిటీ సభ్యులిప్పుడే రంగంలోకి దిగారు ధనాధన్'

'ఇంతకీ కుక్కకాటుకు గురైన వారి పరిస్థితి ఎలా వుంది? అసలు ఎంత మంది ఆస్పత్రిపాలయ్యారు? వారి బంధువులేమంటున్నారు శునకారావ్?'

'ఇక్కడ మనిషి కనబడితే చాలు కుక్కలు వెంటపడి పరుగులు తీయించి మరీ ... దొరికిన వారిని దొరికినట్టు విచక్షణారహితంగా కరుస్తున్నాయి ధనాధన్. మామూలుగా ఇంటి ముందు 'కుక్కలున్నాయి జాగ్రత్త' అన్న బోర్డులు కనిపిస్తుంటాయి. కానీ బెంగుళూరులో విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండుల్లో కూడా అలాంటి బోర్డులు పెద్ద పెద్దవి కనిపిస్తున్నాయి ధనా'

'అన్నట్లు శునకారావ్! వీధి కుక్కలన్నిట్లోకి తెలుపు, నలుపు చుక్కల కుక్క విపరీతంగా కరుస్తోందంటగదా. అది ఆడదా? మగదా? అసలు అదలా రెచ్చిపోవడానికి కారణమేమైవుంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు?'

'ఆ...ధనా! ఇక్కడి ప్రజలు కూడా ఈ విషయం తెలుసుకుందామనే ఎంతో ఆతృతగా పనులన్నీ వదిలిపెట్టి మరీ టీవీలకు అతుక్కుపోయారు. ఇప్పుడే అందిన తాజా వార్త ధనా. 20 మందితో కూడిన బృందం ఎంతో కష్టపడి దాన్ని పట్టుకుని నిపుణులకు అప్పగించింది. కంగారు పడాల్సిందేమీ లేదని, భయంకరమైన కుక్కను అదుపులోకి తీసుకున్నామనీ...దానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో తెలియచేస్తామని వారు చెప్పారు ధనా'

'శునకారావ్! ఇంతకీ జనాలెలా ఫీలవుతున్నారు? కుక్క కాటుకు గురైనవారి నొప్పులెలా వున్నాయ్? వారికివ్వడానికి ఆసుపత్రుల్లో మందులు, ఇంజక్షన్లు అందుబాటులో వున్నాయా లేవా?'

'హా...ధనా...మంచి పాయింట్ అడిగావు. ఇక్కడ అలాంటి ముప్పై మంది ఒకే ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. కట్టుకట్టుకుని ముక్కుతూ మూల్గుతూ వున్నారు. వారు పక్క పక్క బెడ్ల మీదే వుండడంతో ఒకరి అనుభవాలు మరొకరితో పంచుకోవడానికి, ఒకరినొకరు ఓదార్చుకోవడానికి బాగా వీలుగా వుంది. ఇంత కష్టకాలంలోనూ ఇదొక వెసులుబాటుగా ఫీలవుతున్నారు ధనా...'

'మరి వీధికుక్కల నిర్మూలనకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది శునకారావ్?'

'...ధనా.. ఈ విషయమై రాష్ట్ర క్యాబినెట్ కూడా తీవ్రాతితీవ్రంగా చర్చించిందనడానికి ఆ భవనం కిటికీల్లోంచి వచ్చిన వేడిగాలులే నిదర్శనం ధనా. అంత జరిగినా పరిష్కారాన్ని చూపడంలో మాత్రం విఫలమైంది ధనా'

'చివరిగా శునకారావ్...జనాలేమనుకుంటున్నారు?'

'ఏముంది ధనా! ఆ దరిద్రపు కుక్కలను దొరికిన వాటిని దొరికినట్టు రాళ్లతో కొట్టి చంపమని శాపనార్థాలు పెడుతున్నారు. కానీ...అందుకు బ్లూక్రాస్ వాళ్లు అడ్డు చెప్తున్నారు ధనా'

'ఎందుకని శునకారావ్. జనాలు అంత తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటుంటే వీరు అడ్డుపడడమెందుకు?'

'హా...ధనా...వారు ఒక విడ్డూరమైన వాదన చేస్తున్నారు. ఎంత వీధి కుక్కలైతే మాత్రం అవి మాత్రం ప్రాణులు కావా! వాటికి మాత్రం నొప్పి వుండదా? రాళ్లతో కొడితే వాటికి తగలకూడని చోట తగిలితే ఎంత బాధ. మనం కుక్క కరిచింది అని నోటితో చెప్పుకోగలం. కానీ అవి ఆ మాత్రం బాధను కూడా వ్యక్తం చేయలేవుకదా. అందుకని అలాంటి తిక్క పనులను తలపడితే ఊరుకునేది లేదని ధర్నా చేస్తున్నారు ధనాధన్'

'శునకారావ్! ఆ సమస్యను ఎలా అధిగమించవచ్చని ఇక్కడి నిపుణులనడిగాం. కుక్కలు గర్భం దాల్చకుండా ఆపరేషన్ చేయిస్తే... సమస్య చాలా వరకు తగ్గుతుందంటున్నారు.. మీరేమంటారు?'

'సారీ ధనా! ఆ విషయం చెప్పే అవకాశం లేదు. ఇక్కడో కుక్క నన్నే గుర్రుగా చూస్తోంది. ముందు దాని బారి నుంచి నన్ను నేను కాపాడుకోవాలి... '

'వ్వాట్... కుక్క మిమ్మల్నే చూస్తోందా? అదెలా వుంది? బాగా పెద్దగా వుందా?'

'...ఎ...లా చెప్పమంటారు ధనా...నేను రన్నింగ్‌లో కూడా చాలా వీక్. ఇంక ఈ హాట్ న్యూస్ టాపిక్ ఇంతటితో ముగిస్తే నయం. థ్యాంక్యూ... '

'థ్యాంక్యూ శునకారావ్. భయంకరమైన వీధి కుక్కల మధ్య వుండి కూడా అదరకుండా బెదరకుండా మన ప్రేక్షకులకు సమగ్ర సమాచారాన్ని అందించినందుకు ధన్యవాదాలు. ఇవండీ హాట్ న్యూస్ విశేషాలు. ఈ కార్యక్రమాన్ని ఇంత బాగా ఆదరిస్తున్నందుకు మీ అందరికీ ధన్యవాదాలు. రేపటి హాట్ న్యూస్‌లో మళ్లీ కలుద్దాం. చూస్తూనే వుండండి. నిరంతర వార్తా స్రవంతి 2020 న్యూస్ చానల్.



కథ

మూడోతరం

"పెద్ద పెద్ద కంపెనీలు వచ్చి మన షాపులకు పోటీగా పెడుతున్నారు. రిలయెన్స్, మోర్, స్పెన్సర్ వాళ్లంట. మంగలి షాపులు, కూరగాయల షాపులు, బట్టల షాపులు ఇంకా అన్నీ వాళ్లే... ఇంక కుల వృత్తులు, చేతి వృత్తుల వాళ్లు ఏం కావాలి? అందుకే బతుకు దారి చూపించమని ధర్నా!"



- గనారా

అప్పన్న సన్నాయి ఊదుతూనే ఉన్నాడు. రాత్రి పది పదకొండు అయినా బిగబట్టి మరీ ఊదుతూ... ఉన్నాడు. చుట్టుపక్కల వాళ్లు మంచాల మీద పడుకుని అలౌకికానందం అనుభవిస్తున్నారు. మరో గంట గడచినా ఎవరికీ నిద్రాభంగం కలుగదు.

ప్రశాంతత! తమ పగటి పూట కష్టాలు మర్చిపోయి సేద తీర్చుకోవడం కాబోలు! అలసట మరచి వయసుకు తగ్గ ఆలోచనలతో అక్కడివారంతా అలా... అలా గాఢ నిద్రలోకి జారుకుంటారు. అది రూపం లేని అనిర్వచనీయమైన ఆనందం.

స్వరం ఆగితే... 'ఏమైందో!' అనుకుంటారు వాళ్లు. అప్పన్న స్వరం అంటే అంత ఇష్టం వాళ్లకి.

రెండు కిలోమీటర్ల వైశాల్యం కూడాలేని ఆ ఊళ్లో అప్పన్న సన్నాయికి ఓ ప్రత్యేకత ఉంది. తల బిరుసు పెద్ద మనుషులు కూడా నాదస్వరం విని నాగుపాము తల ఊపినట్టు లీనమైపోతారు.

పెళ్ళిళ్ల, పేరంటాలు, శుభకార్యాలకు అతడి సన్నాయి లేకపోతే ఏదో వెలితిగా భావిస్తారు, పట్టుచీరలు... హడావిడిలేని శుభకార్యంలా!! అతను సన్నాయి ప్రాక్టీసు చేస్తాడు. అసలు ఏ శాస్త్రీయ అభ్యాసం లేకుండా శ్రోతలను ఎలా మెప్పించ గలుగుతున్నాడు?! ప్రకృతిలో వచ్చే శబ్దాన్ని ఎలా ఒడిసిపట్టగలుగుతున్నాడు? ఇదే అందరినీ వేధించే ప్రశ్న!!

అప్పన్న వాయిద్యాన్ని గుండెలకు హత్తుకుని, తృప్తిగా కళ్లు మూసుకుని నమస్కరించాడు. అప్పటి వరకు చెవులు నిక్కపెట్టి ఉన్న చంద్రుడు మబ్బుల చాటుకు కదిలాడు. నక్షత్రాలు ఒక్కొక్కటి నిద్రలోకి జారుకున్నాయి. పెరటిలో కొబ్బరి మట్టల మధ్యన పిట్టల కదలిక! ఆ కదలికలకు ఆకుపై మంచుబొట్లు నేలకు రాలాయి. రెండు కొంగలు శబ్దం చేస్తూ వెన్నెలను ఊపిరిగా చేసుకుని వెళ్తున్నాయి.

వీధి మొదలు దగ్గర ఉన్న రావి చెట్టు చెంతకు చేరాడు అప్పన్న. రామాలయంలో నాయుడు వేయించిన కరెంటు దీపం సన్నగా వెలుగుతూ ఉంది.

నాయుడుగారంటే జ్ఞాపకం వచ్చింది. పొద్దునే ఆయన ఇంటికి గడ్డం చేయడానికి పోయి, అక్కడ పని అయిన తర్వాత శాస్త్రిగారింటికి, ఆపైన కరణం గారింటికి, కిరాణాకొట్టు కోమటి గారింటికి వెళ్లాలి. తాత తండ్రులు తనకు ఆస్తిగా ఇచ్చిన పొదిలో ఆయుధాన్ని, మంగలికత్తులను ఆకురాయిమీద సానపట్టాలి.

అప్పన్న లేకపోతే అక్కడివారికి రోజు గడవదు. ఒళ్లు నొప్పులు పుట్టినా, తల తిమ్మిరిగా ఉన్నా.. వారంలో కనీసం రెండు సార్లు అతని చేతులు పడవలసిందే! తలపై లయబద్ధంగా దరువులు పడవలసిందే! తమ భార్యలు నలుగుపెట్టి వెచ్చటి నీటితో స్నానం చేయించే సుఖం కంటే అప్పన్న వొళ్లు పడుతోంటే సుఖమే వేరు! అందుకే ఇలాంటి అప్పన్నలు వాళ్ల వాళ్ల ఇళ్లలో బంధువులే! ఈ పారవశ్యంలో ఊళ్లో రాజకీయాలు, పక్కింట్లో పరిస్థితి... మానసిక వైకల్యం, వైఫల్యం రెండూ పంచుకుంటూ వుంటారు!

అప్పన్నకు పూట గడవకపోవడం అంటూ వుండదు. ఖాతాల పనితో పొద్దు ఎక్కితే, అక్కడ నుండి గంగరావిచెట్టు, కాలవగట్టు మీద పావలో పరకో వస్తూనే ఉంటుంది. శుభ కార్యాలు, ఖర్మ కాండలు.. ఎన్నో ఉండనే వున్నాయి. ఏ శాస్త్రం కూడా చాకలి, మంగలి... వాళ్ల వాళ్ల కుల వృత్తిని నిర్లక్ష్యం చేయమని చెప్పలేదని శాస్త్రులు గారు అంటూంటారు "వాడికి చదువు ఏమిట్రా? ఏవో రెండు అక్షరం ముక్కలు వచ్చాయి చాల్లే!!" అని.

అప్పన్న మనసులో మదనపడుతూనే వుంటాడు. శాస్త్రిగారబ్బాయి సంస్కృత శ్లోకాలు చదువుతూ ఉంటే, చౌదరిగారబ్బాయి పుస్తకాలతో పరుగులు తీస్తుంటే తన నలుసుకూడా అలా కాకపోతాడాని!! వారి కలిమి, బలిమి చూసి 'మనకు భగవంతుడు ఇదే ఇచ్చాడు' అని మనసులోనే సమాధానపడ్డుంటాడు. ఏదైతేనేమి తమ రోజులు నల్లేరు మీద బండిలా నడిచిపోతూ ఉన్నాయి. తన పొదిలో సన్నాయి చల్లగా వుండాలి. అదే అతనికి పదివేలు.

మంచులో తడిసిన ఇసుకలో చల్లదనం అతని పాదాలు తాకి హాయిని గొల్పింది. చల్ల గాలి అతని దేహాన్ని లాలనగా తాకుతోంది. ఇంట్లో ఆడది కలత నిద్రలో కదలాడుతుందన్న జ్ఞాపకం వచ్చి ఇంటికి కదిలాడు.

★ ★ ★

"ఏరా అప్పన్నా! మనవడు పుట్టాడంట!"

"అవును బాబయ్యా!!" అప్పన్న కత్తిని నేరుగా గడ్డం పైనుండి జారుస్తున్నాడు.

"నువ్వు అదృష్టవంతుడివిరా! నీ కొడుకు సెలూన్ పెట్టాడట!" నాయుడు విషయాన్ని ప్రస్తావించాడు. ఆయన భార్య గొడ్ల చావిడి దగ్గర పాలికాపుపై పెత్తనం చెలాయిస్తోంది. కోడలు ఆమెకి కాఫీ ఇచ్చి, మామగారికి కూడా అందించింది.

"అప్పన్నా.. వెళ్లేప్పుడు చెప్పు, కాఫీ తాగుదువుగానీ!" అంది కోడలు.

"ఎలా నడుస్తోందట" సెలూన్‌ని ఉద్దేశించి

అడిగారు నాయుడుగారు.

"కుర్రాళ్ళు కదా బాబయ్యా! మహా వుత్సాహం. మావాళ్ళ కుర్రోడే వాటాదారుడు. సినిమాఆలు వీధిలో పెట్టాడు సెలూన్!"

"సంపాదన బాగుందా?"

"రాత్రుళ్ళు ఇంటికి వుషారుగానే వస్తున్నాడు బాబయ్యా! పెళ్లాంకూడా షోకులు పోతూవుంది"

"ఇప్పుడు అంతా సెలూన్లకే పోతున్నార్రా!"

"ఏమో బాబయ్యా! వడ్డీలకు తెచ్చి పెట్టాడు. ఎలా నడుపుతాడో ఏంటో బాబయ్యా!"

"నువ్వు పొది పట్టుకుని ఇంటింటికి తిరిగే పనే లేదు"

"అవును పనులు తగ్గాయి బాబయ్యా! అంతా ఫ్యాషను అయిపోయింది"

అప్పన్న ఎంతో కలతతోనే అన్నాడు. రోజులు మారుతున్నాయి. ఎవరో పాతతరం వాళ్ళు... అదీ ఇల్లు కదలలేనివాళ్ళు.. ఇటువంటి ఖాతాలే కొన్ని వున్నాయి. జంక్షన్, జంక్షన్‌కు సెలూన్, తిరిగే కుర్చీలు, చుట్టూరా అద్దాలు, రంగురంగుల వాసన నూనెలు... రేడియోలో సిలోన్ పాటలు, వార్తా పేపర్లు... అదో మంచి కాలక్షేపం. రాజకీయాలకు, సినిమాలకు చర్చావేదికలు. ఈ ఆధునిక సెలూన్లు.

ఆదేకాక ఇప్పుడన్నీ బ్యాండు మేళాలు. రంగురంగుల డ్రెస్సులు, రకరకాల వాయిద్యాలు, సినిమా పాటల అనుకరణలు.. తారాస్థాయిలో ఉత్సాహం! తన సన్నాయి ఎవ్వరికీ అక్కర్లేదు. స్వరంలో మాధుర్యం అక్కర్లేదు. లాలనగా అమ్మ స్పర్శ కాదు కావలసింది. దూకుడు కావాలి. ఇదొక తరహా ప్రపంచం. మారిపోతోందా? చెడిపోతోందా? ఈ రకమైన ఆలోచనలు అతడిలో కలిగేటప్పుడు మౌనంగా గంభీరంగా మారిపోతాడు అప్పన్న. ఒకప్పుడు శ్రావ్యంగా వినిపించే సన్నాయి వాయిద్యం ఇప్పుడు పనికిరాకుండా పోయింది. ఎవరో పూర్వకాలం వాళ్ళు, అంతంత మాత్రం డబ్బులు ఉన్నవాళ్ళు చారెడు బియ్యం ఇచ్చేవాళ్ళు. తనలో తనే స్వగతం చెప్పుకుంటూ... రామాలయం రావిచెట్టు దగ్గరకు చేరాడు.

చెప్పులు కుట్టే శివయ్య దుకాణం తెరుస్తున్నాడు. ఆ రోడ్డు పక్క గోడకు తాటాకు గొడుగు అమరుస్తున్నాడు. "రా బావా! పొద్దునే పనులు అయిపోయాయా?!" అడిగాడు శివయ్య.

"పనులు ఎక్కడ వున్నాయిరా! పొద్దు నడినెత్తికి వచ్చేదాకా... పనులు ఆడడంలేదు" బాధగా చెప్పాడు అప్పన్న.

"నా పనీ అలాగే ఉంది బావా. ఈ మధ్యన ఒక్క చెప్పుల జత కూడా కుట్టలేదు. దారినపోయేవారు చెప్పులు తెగితే ఒక రూపాయి ఇచ్చి కుట్టించుకుంటున్నారు"

"అందరి పరిస్థితి ఇంచుమించు అలాగే వుంది"

"టీ తాగుదామంటే డబ్బులు కూడా లేవు. రాత్రి కూడు కూడా లేదు. నువ్వు తాగావా బావా"

"నాయుడు గారి కోడలు ఇచ్చింది. ఈ పావలాతో టీ తాగిరారా శివయ్యా!"

"సరేలే... కాసేపటిలో ఎవరో ఒకరు రాకపోరు!"

"నాకెన్ని సార్లు కళ్ళు, మొహం తిరిగితే నువ్వు చూడలేదు" –వాళ్ల మాటల్లో ఆప్యాయత వుంది. వారి కష్టాల్లో సానుభూతి వుంది. ఎవరి కులవృత్తి వారిది. వారి కష్టానికి మాత్రం కులం లేదు, మతం లేదు.

"ఏరా శివయ్యా! నీ కొడుకు రావడం లేదా?" అడిగాడు అప్పన్న.

"లేదు బావా! ఇద్దరి బేరాలు సరిపోవట్లేదని సాయిబుగారి కొట్లో చెప్పులు కుట్టడానికి చేరాడు. అక్కడ రోజు కూలి. ఆడి పని అంతా కూలికి లొంగిపోయింది.

కనీస అవసరాలతో జీవితం, గజం గుడ్డ, పిడికెడు మెతుకులు, ఒకరి సహకారంతో మరొకరు బతికే సామ్రాజ్యం. గ్రామ అవసరాలు తీరే దశనుండి గ్రామాలను దోచుకునే అస్పష్టమైన నాగరికత వైపుకు ప్రయాణం. కనపడని భగవంతునిపై భారం వేసి తమకు తెలియకుండానే ప్రయాణించే మూగ జీవులు! ఏ మార్పు ఎందుకు వస్తుందో తెలియదు!! ఒక తరం నుండి మరో తరానికి అనివార్యమైన అంతరం!!

★ ★ ★

గోలంలో నీళ్లు పోసి, అంట్లు తోముతూ ఏదో గొణుగుతూ ఉంది కోడలు. అప్పన్న నీరెండలో కూర్చున్నాడు. అతనికి ఇన్ని టీ నీళ్లు ఇచ్చింది. నాలుగడుగులు వేస్తుంటేనే కళ్లు తిరుగుతున్నాయి. కత్తి పట్టుకుంటే చెయ్యి వణుకుతోంది. సన్నాయి వాయిద్యానికి అక్కడక్కడా కన్నాలు పడి అపశ్రుతి పలుకుతోంది. తన తోటి వాళ్ళు కాలం చేశారు. కొడుకు పోయాడు. మనవడేమో లోకజ్ఞానం లేనివాడు.

సెలూన్‌కి బేరాలు ఉండడం లేదట, పెద్ద పెద్ద పెట్టుబడులు... ఆడాళ్ల బ్యూటీ క్లినిక్‌లు, మగాళ్లకు కూడా బ్యూటీ క్లినిక్‌లు, అన్నీ ఏసీలతోనే! ఒక్కోచోట ఆరోగ్య సూత్రాల మాటున అనాగరిక, అసభ్య కార్యకలాపాలు. కొద్ది రోజులుగా అతని మనవడు ఆందోళనగా ఉంటున్నాడు.

కులం వాళ్ల మీటింగ్‌లని, ఎవరో సంఘం వాళ్ళు రమ్మంటున్నారని తిరుగుతూ ఎప్పుడో అర్ధరాత్రి, అపరాత్రి వేళల్లో ఇంటికి వస్తున్నాడు. కాటికి కాళ్లు చాచిన అప్పన్నకు ఇదంతా అయోమయంగా ఉంది.

క్రితం రాత్రి అట్టముక్కల మీద కొన్ని రాతలు రాసి కర్రలకు వేలాడ దీశాడు (ప్లకార్డులు). ఎర్ర జెండాలు కట్టాడు. ఆందోళన... ధర్నా...! అందుకే కోడలు సణుగుతూ వుంది.

"ఏమిట్రా హడావిడి! ఏమిటి వివరంగా చెప్పరా బాబు!" సైకిలుకు కట్టుకున్న సామాగ్రిని చూసి మనవణ్ణి పలకరించాడు అప్పన్న ఆతృతగా.

"పెద్ద పెద్ద కంపెనీలు వచ్చి మన షాపులకు పోటీగా పెడుతున్నారు. రిలయెన్స్, మోర్, స్పెన్సర్ వాళ్లంట. మంగలి షాపులు, కూరగాయల షాపులు, బట్టల షాపులు ఇంకా అన్నీ వాళ్లే... ఇంక కుల వృత్తులు, చేతి వృత్తుల వాళ్ళు ఏం కావాలి? అందుకే బతుకు దారి చూపించమని ధర్నా!"

అప్పన్నకు ఇప్పుడు అంతా అర్థమౌతోంది. తన కొడుకు సెలూన్ పెట్టినప్పుడు తాను నడిరోడ్డు వైపు వచ్చాడు. పనులు మెల్లగా తగ్గాయి. తన మనవడి తరం వచ్చేటప్పటికి కులవృత్తి కాస్తా వ్యాపారంగా మారింది. ఇంక బతికేది ఎలా? రెండో తరానికి నాలుగు అక్షరం ముక్కలు నేర్పాడు. కాలం వాళ్లకి సిన్మాలు, షికార్లు, వ్యసనాలు అలవాటు చేసి అభివృద్ధి కానివ్వలేదు. మరి మూడోతరం? వ్యాపార సంస్కృతిలో కొట్టుకుపోతున్న ఈ కాలంలో కులవృత్తులు, చేతి వృత్తులు నామరూపాలు లేకుండా పోతున్నాయి. అదే అప్పన్నకు ఆందోళనగా వుంది. ఏం చేయాలో ఎలా బతకాలో పాలుపోవడంలేదు.

★

నిముషంలో ఎన్ని గుర్తున్నాయ్...

హాయ్...త్వరగా రావాలి. ఇక్కడ సరిగ్గా 22 జంతువులున్నాయి. మీరు కరెక్టుగా నిముషం సేపు వాటన్నిటినీ చూడాలి. తర్వాత కళ్లు మూసుకుని వాటి పేర్లన్నీ చెప్పాలి. ఎన్ని జంతువుల పేర్లు చెప్పగలిగితే మీకు అన్ని మార్కులొచ్చినట్టు. అంటే ఇది మీ జ్ఞాపకశక్తికి బుల్లి పరీక్ష అన్నమాట.

15 తప్పులేంటోచ్

పిల్లలూ ఈ బొమ్మ చూశారుగా. అదిరింది కదూ. అయితే ఆర్టిస్టు అంకుల్ ఇందులో పదిహేను తప్పులు వుండేలా గీశారు. అంటే ఒకచోట వుండవలసిన వస్తువులు మరోచోట వుండడం వంటివన్నమాట. అవేంటో కనిపెట్టి సున్నా చుట్టండి. తర్వాత మా సమాధానంతో పోల్చుకోండే.

ఫ్రెండ్ ఎక్కడ?

హాయ్... మనమంతా ఫ్రెండ్స్ కదా! ఇంగ్లీషులో ఫ్రెండ్ స్పెల్లింగ్ పైనున్న బొమ్మలో దాగుంది. ఒక్కో అక్షరాన్ని వెతికి వాటన్నింటిని కలిపేయండి.

చేద్దామా

పెన్సిల్ డబ్బా...

హాయ్ నేస్తాలూ... మీకు ఇష్టం వుండదు కానీ మాట్లాడక తప్పడం లేదు. మీకు స్కూళ్లు తెరిచేస్తారుకదా. అదిగో అప్పడే స్కూలు అనగానే మొహం తిప్పకుంటున్నారు. కానీ మేం చెప్పేది అచ్చంగా దాని గురించి కాదులే. స్కూలుకెళ్లేటప్పుడు ఉపయోగపడే వస్తువు తయారు చేయడం గురించి. స్కూలు, ట్యూషను అంటూ పరుగులు తీసి పెన్సిళ్లు, పెన్నులు ఎక్కడంటే అక్కడ విసిరేసి తర్వాత వెతుక్కుని చికాకు పడతారుకదా. అందుకని పెన్సిల్ డబ్బా తయారుచేయడం నేర్పిద్దామనుకుంటున్నాం. రెడీనా మరి.

<u>ఏమేం కావాలంటే...</u>

పౌడర్ డబ్బా, కాటన్ గుడ్డ (రంగురంగుల డిజైన్లున్నది), ఫెవికాల్, కత్తెర.

<u>ఎలా చేయాలంటే...</u>

ముందుగా బొమ్మలో చూపించినట్టు పౌడర్ డబ్బాను కావాల్సిన సైజుకి కత్తిరించుకోవాలి. తర్వాత కాటన్ బట్టను కూడా పౌడర్ డబ్బా లోపల, బయట అతికించడానికి సరిపడినంత వరకు కత్తిరించుకోవాలి. దాన్ని ఫెవికాల్‌తో ముందు లోపలి వైపు అతికించాలి. బాగా ఆరాక బయటకూడా అతికించాలి. అంతే పెన్సిల్ హోల్డర్ రెడీ. దీన్ని పెన్నులు పెన్సిళ్లు పెట్టుకోడానికే కాదర్రా. డ్రెస్సింగ్ టేబుల్ దగ్గర దువ్వెనలు పెట్టుకోడానికి కూడా వాడొచ్చు. మరి చేసేస్తారా అయితే ఒక విషయం గుర్తుంచుకోండి డబ్బాను కత్తిరించేటప్పుడు అవసరమైతే మీ పెద్దల సాయం తీసుకోవడం మరువకండే.



\- చూటీ



ఎన్ని రాయగలరు?

ఇవాళ ఏంటోగానీ అన్నీ ఇంగ్లీషుకు సంబంధించిన పజిల్సే వస్తున్నాయర్రా. అయినా మీకో లెక్కా ఇదిగో ఇక్కడ చూడండి. ఈ పాప ఓ బొమ్మ పట్టుకుందికదా. అందులో ఓ కోట వుంది. దాన్ని ఇంగ్లీషులో fort అంటాం కదా. దానికి ఆంగ్ల అక్షరం y కలిపామనుకోండి. ఏమౌతుంది? forty కదా. తమాషాగా లేదు. వేరు వేరు అర్థాలనిచ్చే రెండు పదాలు కలిపితే కొత్త పదం రావడం. అలా ఆంగ్ల అక్షరం 'y'కి కొన్ని పదాలను కలిపి కొత్త పదాలను సృష్టించగలరా? అలా పది పదాలు కావాలి. మరి ఆలోచించండి.

ఎన్ని రకాల బూరలు?!

హాయ్ బుడుగులూ... వీధిలోకి బూరలమ్మే అబ్బాయొస్తే గొడవపెట్టుకుని మరీ కొనిపించుకుంటారు కదా. మరైతే మీ బాలనేస్తాలు పేజీలోక్కూడా బూరలమ్మే అబ్బి వచ్చేశాడు. అయితే అతని దగ్గర ఎన్ని రకాల బూరలు ఎన్మున్నాయో మీరే లెక్కించి చెప్పాలి.



తేనెతుట్టెను చేరేదెలా?

చిన్నారులూ.. మీరు బోలెడన్ని సార్లు తేనె తినివుంటారు. తియ్యగా మజాగా వుంటుందికదా. ఆ తేనెను తేనెటీగలు బోలెడంత దూరం విసుగు విరామం లేకుండా ప్రయాణించి సంపాదిస్తాయి. అలా ఒక తేనెటీగ రెండు డబ్బాలనిండా తేనె సేకరించింది. దాన్ని తుట్టెలో భద్రపరచాలని చూస్తోంది. కానీ గజిబిజి దారులు బోలెడు.

కాస్త మీరు సాయం చేద్దురూ...

చకచకా నింపగలరా!

హాయ్ పిడుగులూ...మీకు ఇంగ్లీషు భలే వచ్చని బడాయి పోతారుకదా. మరైతే ఆంగ్ల అక్షరం 'A' నుంచి 'Z' వరకు ఉపయోగించి ఈ గళ్లను నింపాలి. అలా ఐదు పదాలు నింపితే మీకు ఐదుకు ఐదు మార్కులు వచ్చినట్లే. మరి చకచకా నింపేయండి. అయితే ఒక షరతు. ఒకసారి ఉపయోగించిన అక్షరాన్ని మరోసారి వాడకూడదు. ఓకేగా.



జవాబులు

ఎన్ని రకాల బూరలు?!:

6 గుండ్రని బూరలు, 4 పొడవాటి బూరలు, 3వంకర టింకర బూరలు.

15 తప్పులేంటోచ్:

1.గోడమీది ఫొటో,2.క్యాండిల్ స్థానంలో క్యారెట్, 3.అంకుల్ నోట్లో పైప్, కళ్లజోడు, 4. చొక్కా జేబులో పక్షి, 5.ఫ్లైర్ హౌసులో తలకిందులైన మంట, 6.అంకుల్ కాలి బూటు, 7.అంకుల్ ప్యాంటు, 8.పాప నెత్తి మీద పిల్లి, 9. బూటును ఇస్త్రీ చేయడం,10.ఇస్త్రీ పెట్టె అంకుల్ బూటుకు ఉండదం,11. ఇస్త్రీ పెట్టె టేబుల్ కాలు స్థానంలో హాకీ కర్ర, 12.అమ్మాయి కాలి బూటు, చెప్పు 13.టేబుల్ లైటు మీద బాతు, 14. సోఫా కాలి స్థానంలో షటిల్ కాక్. 15. అమ్మాయి మెదలో వాచీ.

చకచకా నింపగలరా!

ప్రపంచ పీఠభూమి ప్రగతి గీతి

టిబెట్...ప్రపంచంలోని అత్యంత ఎత్తయిన పీఠభూమి. హిమాలయాల మధ్య వున్న ఈ ప్రాంతంలో యాభయ్యేళ్ల క్రితం వరకు కరడుకట్టిన బానిస వ్యవస్థ వుండేది. మతం ముసుగులో లామాలు టిబెట్‌ని నరకానికి నకలుగా మార్చివేశారు. మధ్యయుగాల వెనక్కి నెట్టేందుకు శతవిధాలా ప్రయత్నించారు. మార్పు కోరుకున్న ప్రజానీకం చైనా సహకారంతో, తమ జీవితాలను కకావికలం చేసిన పాత వ్యవస్థకు పాతరేసి నవ టిబెట్‌ను నిర్మించుకున్నారు. ఇప్పుడక్కడ ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విమానాశ్రయం, బుల్లెట్ వేగంతో దూసుకుపోయే రైళ్లు, అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యావైద్య రంగాలు, శరవేగంగా విస్తరిస్తున్న ఐటీ, అభివృద్ధి చెందిన దేశాలను తలదన్నే మౌలిక వసతులు అగుపిస్తాయి. ప్రజలు తలచుకుంటే, వారభీష్టాన్ని నెరవేర్చే ప్రభుత్వాలుంటే ఎన్నో అద్భుతాలు సాధ్యమౌతాయని టిబెట్ రుజువుచేస్తోంది.

లామాల ప్రభావంతో నడిచిన టిబెట్ ఎలా వుండేది? అప్పటి ప్రజానీకం ఎలాంటి కష్టాలనుభవించింది? ఆర్థిక వ్యవస్థ ఎలా వుండేది? ప్రజానీకం కోరుకున్న మార్పును లామాలు ఎందుకు అంగీకరించలేదు? మారిన టిబెట్ ఎలా వుంది? వాస్తవాలేంటి? వంటి అంశాలు మీకోసం ఈవారం అట్టమీది కథగా మీ ముందుంచాం.

- జగదీష్

టిబెట్‌లో ప్రజాతంత్ర మార్పు 1959 నుంచి ప్రారంభమైంది. అంతకుముందు టిబెట్ అచ్చంగా మధ్యయుగాలను తలపింపచేసేది. లేదా నరకానికి నకలుగా ఉండేది. 1959కి పూర్వం టిబెట్ ముఖ్యంగా మఠాలలోని సీనియర్ లామాలు, ప్రభుత్వాధికారులు, బడా భూస్వాములు, ప్రభువుల ఆధీనంలో ఉండేది. వీరంతా మొత్తం జనాభాలో అయిదుశాతం కన్నా తక్కువగా ఉండేవారు. 90శాతం జనాభా భూమి దున్నే జీతగాళ్లదే (సెర్ఫులు). వీరిని ట్రాల్పాలని పిలిచేవారు. వీరికి చిన్న కమతాలు దున్నుకునేందుకు ఇస్తారు. తన యజమాని భూమిలో వెట్టిచాకిరి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ వెట్టిచాకిరి చేసే ఓపిక చచ్చిపోతే లేదా బలహీనుడిగా మారిపోతే అతనికిచ్చిన ఆ కాస్త భూమిని, పశు సంపదను లాగేసుకుని బానిసలుగా దిగజారుస్తారు. వీరిని స్పీకింగ్ టూల్స్'గా పిలుస్తారు. ఒకసారి బానిసగా మారితే వారి భవిష్యత్తు వంశాలు కూడా బానిసలా ఉండాల్సిందే.

సెర్ఫులను చిమ్నీలుండే చిన్న ఇళ్లలో ఉంచేవారు. వీరికి నిజమైన స్వంత ఆస్తి అనేదేమీ లేదు. మనిషిగా పుట్టడమే కానీ తమ శరీరం మీద వీరికి ఎటువంటి అదుపు ఉండేది కాదు. పెళ్లి చేసుకోవాలన్నా, ఆఖరుకు పిల్లలను కనాలన్నా తమ యజమాని అనుమతి తప్పని సరి. పిల్లలు పుడితే యజమానికి పన్ను చెల్లించుకోవాల్సి వచ్చేది. ఇంకో మాటలో చెప్పాలంటే భూస్వాములు వీరిని తమ సంపదగా భావించేవారు. తమ అప్పులు చెల్లించుకోవడానికి, లేదా ఆదాయం గడించేందుకు ఈ సెర్ఫులను అమ్మడం, కొనడం కూడా చేసేవారు.

భూమి మీద, ఉత్పత్తిసాధనాలమీద, సెర్ఫులమీద టిబెట్‌ను ఏలుతున్న మూడు సెక్షన్లమీద ఉన్న పట్టును ఈ గణాంకాలు తెలియచేస్తాయి. 1959కి ముందు లభించిన గణాంకాల ప్రకారం టిబెట్‌లో 30లక్షల 'మ్యు'ల భూమి ఉంటే స్థానిక భూస్వామ్య ప్రభుత్వం 30.9శాతం, భూస్వాములు లేదా ప్రభువుల చేతిలో 29.6 శాతం, మఠాలు, బడా లామాల చేతిలో 39.5 శాతం భూమి కేంద్రీకృతమై ఉండేది. వీటిమీద వచ్చే ఫలసాయం, పంట, సంపద అంతా ఈ మూడు తరగతులకే చెందేవి. 1959కి ముందు 14వ దలైలామా వద్ద 27 వ్యవసాయక్షేత్రాలు, 30 పచ్చిక బయళ్లు, 6000 మంది సెర్ఫులుండేవారు. వీరిద్వారా సంవత్సరానికి 462,000కిలోల బార్లీ, 35000కిలోల బట్టర్, 20లక్షల లియాంగ్ (15లియాంగులు కలిపి ఒక సిల్వర్ డాలర్‌తో సమానం)ల టిబెట్ సిల్వర్, 300 ఆవులు, 175 ఉన్న వస్త్రాల రోల్స్ సంపాదించేవారు. 1959నాటికి దలైలామా వద్ద 160,000 లియాంగ్‌ల బంగారం, 950లక్షల వెండి లియాంగ్‌లు, 20,000 రకాల ఆభరణాలు, 10,000 రకాల సిల్కు, సాటిన్ ఫాబ్రిక్, అరుదైన ఫర్ బట్ట, లక్షల యువాన్ల విలువ చేసే పగడాలు ముత్యాలు కలిగిన వందలాది వస్త్రాలు

ఉన్నాయి.

నరకానికి నకలు

ఈ భూస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు లామాలు కఠినమైన నియమ నిబంధనలను పెట్టేవారు. అయితే ఈ నియమనిబంధనలన్నీ మన దేశంలోని మనుధర్మాన్ని పోలి ఉంటాయి. అంటే మన భారతదేశంలో రాజ్యాంగం రాసుకోక మునుపు కులాన్ని బట్టి శిక్ష ఎలా అమలయ్యేదో, అక్కడ స్థాయిని బట్టి శిక్ష ఉండేది. ఆయా స్థాయిలో ఉన్న వారి శరీరాలకు, ప్రాణాలకు కూడా విలువ మారుతుంటుంది. ఒక సెర్ఫు తన యజమానిని గాయపరిస్తే అతన్ని ఏమైనా చేయొచ్చు. చంపేయొచ్చు కూడా. కానీ అదే యజమాని సెర్ఫును గాయపరిస్తే ట్రీట్‌మెంట్ ఖర్చు, చంపేస్తే అంత్యక్రియల ఖర్చు మాత్రం భరించాల్సి ఉంటుంది. పని ఒత్తిడిని భరించలేక పారిపోయినా, నియమనిబంధనలను ఉల్లంఘించినా, లేదా ఉన్న తరగతుల వారి ఎదురుగా నిలబడి గట్టిగా మాట్లాడినా, కనీసం అభిప్రాయం చెప్పినా భయంకరమైన శిక్షలను అమలు చేసేవారు.

కనుగుడ్లు ఊడబెరకడం, చేతులు విరగ్గొట్టడం, కాళ్లను సుత్తెతో నుజ్జుచేయడం, కళ్లలో వేడి నీళ్లు పోయడం, నోట్లో సలసలకాగే నీరు పోయడం, తోలుసంచిలో కట్టేసి అయిదు నిమిషాల పాటు నీటిలో ముంచడం, అప్పటికీ ప్రాణాలు పోకపోతే చనిపోయేదాకా ముంచడం, నాలుక కోయడం, ముక్కు చెక్కడం, వేళ్లు విరగ్గొట్టడం, తప్పు చేసింది స్త్రీ అయితే సామూహిక అత్యాచారానికి పాల్పడడం వంటి శిక్షలు అమలు జరిపేవారు. ప్రతి సెర్ఫు యజమాని ఇంట్లో ఇలాంటి శిక్షలు నిర్ణయించడానికి, అమలు చేయడానికి అవసరమైన న్యాయవ్యవస్థ, శిక్ష విధించే శాలలు, పనిముట్లు ఉండేవి. 20వ శతాబ్దం ప్రథమార్థంలో టిబెట్‌లో పర్యటించిన రష్యన్ ట్రావెలర్ పుణ్యక్షేత్రమైన టిబెట్ గురించి ప్రస్తావిస్తూ... 'శిక్ష అనుభవించిన వారందరూ పేదలే. వీరిలో అనేక మంది రెండు కళ్లు లేక, ముక్కు చెక్కబడి, వేళ్లు కత్తిరించబడి బిక్షమెత్తుతున్నారు. ఇంకొంతమంది మెడ చుట్టూ చెక్క కాలర్ బిగించి అత్యంత మారుమూల ప్రాంతాల్లో వెట్టి చాకిరీ చేయించేందుకు తీసుకెళ్తున్నారు. వెట్టిచాకిరిలోనూ అత్యంత క్రూరమైనది రవాణా. టిబెట్ వంటి ప్రాంతాల్లో సరుకులనైనా, మనుషులనైనా వెట్టిచేసే బానిసలే తీసుకెళ్లాలి. అక్కడ ఏ మాత్రం తేడా వచ్చినా వారి జీవితం ముగిసినట్లే' అని పేర్కొన్నారు.

అంతెందుకు 14వ దలైలామా జూనియర్ ట్యూటర్ అయిన ట్రైజాంగ్ రిన్‌పోషే టిబెట్ పూర్వ ప్రభుత్వ గణాంకాల ప్రకారమే 500 మంది సెర్ఫులను, పేద సన్యాసులను గాయపర్చడమో, చంపేయడమో చేశాడు. 121 మందిని జైల్లో పెట్టాడు. 89 మందికి ద్వీపాంతరవాస శిక్ష వేశాడు. 538 మందిని బానిసలుగా మార్చాడు. మరో 1025 మంది సాధారణపౌరులను కూడా దేశం నుంచి బహిష్కరించాడు. 72 మంది వితంతువులు- 484 మంది స్త్రీలపై అత్యాచార పర్వానికి అక్కడికక్కడే వుండి హుకూం జారీ చేశాడు.

స్తంభించిన టిబెట్ ఆర్థిక వ్యవస్థ

భూస్వాములు, లామాలు, భూస్వామ్య ప్రభుత్వం తమ వ్యవస్థను కాపాడుకునేందుకు సెర్ఫులను వంశపారంపర్య వెట్టి చాకిరి కింద, బానిసల కింద మార్చివేస్తూ పోయారు. సెర్ఫుల మీద పన్నులు భారీగా వేస్తూ పోయారు. లామాల కింద ఉన్న రెండు ఆర్థిక సంస్థలు సైతం భారీ వడ్డీలు వసూలు చేసేవి. అవి ఎలా ఉండేవంటే ముత్తాత 77ఏళ్ల క్రితం 50కిలోల ధాన్యాన్ని అప్పుగా పొందినందుకు ఒక కుటుంబంలో రెండు తరాలు వెట్టిచేసి 3000 కిలోల ధాన్యాన్ని కేవలం వడ్డీగా చెల్లించుకోగలిగాయి. సదరు సంస్థ మాత్రం తనకు 100,000 కిలోల ధాన్యం రావాల్సి ఉందని లెక్కకట్టింది. దీనిని బట్టి వచ్చే తరాలు కూడా వీటి సేవలో నిమగ్నమవ్వాల్సిన పరిస్థితి.

లామాలు కొత్తది ఆహ్వానించేవారు కాదు. వారి మూలాలు ఎక్కడ చెదిరిపోతాయోనన్నది వారి భయం. అందుకే ఉత్పత్తిలో ఆధునికతకు చోటివ్వలేదు. తరతరాల తమ బానిసత్వ పద్ధతులు కొనసాగించడానికి వాటిని ఆటంకంగా భావించి, టిబెట్ అభివృద్ధికి వారే

మతం ముసుగులో...

దలైలామా టిబెట్ నుంచి పారిపోయిన తరువాత శాంతి పేరిట టిబెట్‌ను నిట్టనిలువున చీల్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తూ వచ్చారు. తనను తాను కేవలం మతానికి సంబంధించిన వ్యక్తినని చెబుతూ తెరవెనుక నుంచి అమెరికాతో అత్యంత స్నేహపూరిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. మధ్యవర్తుల ద్వారా సిఐఎతో సంబంధాలు కలిగి ఉన్నట్లు అనేక ఆధారాలు కూడా లభ్యమయ్యాయి. 1952 నుంచి 1992 వరకు అమెరికా అధ్యక్ష అభ్యర్థులకు సిఐఎ ఇచ్చిన బ్రీఫింగ్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో కూడా లభ్యమవుతున్నాయి. శాంతిపేరిట సాయుధతిరుగుబాటు, అల్లర్లు సృష్టిస్తున్న టిబెటన్ యూత్ కాంగ్రెస్ (టివైసి)కి సిఐఎ ఆయుధ, సాంకేతిక, శిక్షణ వంటి సహకారాలను అందిస్తోంది. తనను తాను ప్రవాసంలో ఉన్నట్లు ప్రకటించుకుని టిబెట్‌ను అల్లకల్లోలం చేసేందుకు ఈ 73ఏళ్ల మతగురువు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాడు.



ఆటంకిగా మారిపోయారు. ప్రపంచమంతా వేగంగా ముందుకెళ్తున్నప్పటికీ, లామాల ఆధీనంలోని టిబెట్ మాత్రం మధ్యయుగాల నుంచి మరింత వెనక్కు వెళ్లనారంభించింది. పన్నులు, శిక్షలు, వడ్డీలు, నిరంతర బానిసత్వం టిబెట్‌ను మరింత మృగ్యం చేసేందుకు దోహదపడింది.

ఇంకో మాటలో చెప్పాలంటే బానిసల నుంచి, సెర్ఫుల నుంచి, సీనియర్ లామాల వేధింపులకు తాళలేని చిన్న ర్యాంకు సన్యాసుల నుంచి, మధ్య తరగతి నుంచి పాలకులకు అనేక విజ్ఞప్తులు వచ్చిపడ్డాయి. వీటిని క్రూరంగా అణచివేసేందుకు అప్పుడున్న పాలకవర్గం తీవ్రంగా ప్రయత్నించింది.దీనిని తిప్పికొట్టేందుకు వెట్టి చాకిరీ చేస్తున్న వారంతా సాయుధ తిరుగుబాటుకు కూడా పాల్పడ్డారు. దీనిని పరిగణనలోకి తీసుకునే అప్పటి స్థానిక ప్రభుత్వ కేబినెట్ మంత్రి ఒకరు 'టిబెట్ ఇక ముందు కూడా ఇలాగే కొనసాగితే సెర్ఫులందరూ హతులవుతారు. ప్రభువులు ఏ మాత్రం బతకలేని పరిస్థితి వస్తుంది. టిబెట్ అంతరించిపోతుంది' అని పేర్కొన్నారు.

పరివర్తనకు అంగీకరించని లామాలు

శతాబ్దాల కాలం నుంచి టిబెట్ చైనాలో అంతర్భాగం.1949లో మావో నేతృత్వంలోని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్‌ఎ) కిమింగ్‌టాంగ్ సేనలను పూర్తిస్థాయిలో ఓడించిన పిమ్మట పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఆవిర్భవించింది. ఆ తరువాత కొమింగ్‌టాంగ్ ఆధీనంలో ఉన్న బీపింగ్ (బీజింగ్)ను, హునాన్, యన్నాన్, జిన్‌జాంగ్, జైకాంగ్ వంటి ప్రాంతాలను శాంతియుతంగా విముక్తి చేసింది. టిబెట్‌లో ఉన్న ప్రత్యేక పరిస్థితులను గమనంలో పెట్టుకున్న చైనా, దానిని కూడా శాంతియుతంగా విముక్తం గావించేందుకు ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగానే అది 1950లో స్థానిక ప్రభుత్వాన్ని గుర్తించి, శాంతియుత విముక్తి కోసం చైనా పీపుల్స్ కాంగ్రెస్ సమావేశానికి రావాలని పిలుపునిచ్చింది. ఫిబ్రవరి 1951న 14వ దలైలామా తన ప్రతినిధులను చైనాకు పంపారు. వీరు చైనా పభుత్వంతో చర్చలు జరిపిన మీద '17-ఆర్టికల్ అగ్రిమెంట్'ను రూపొందించి దానిపై ఇరుపక్షాలు సంతకాలు చేశారు. ఇది మే 23,1951లో జరిగింది. ఈ ఒప్పందాన్ని టిబెట్‌లోని అన్ని తరగతుల ప్రజానీకం హర్షించింది. అదే ఏడాది సెప్టెంబర్ 26-29 మధ్య టిబెట్ స్థానిక ప్రభుత్వం నిర్వహించిన సమావేశం సైతం ఈ ఒప్పందాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. అక్టోబరు 24న దలైలామా మావోకు ఒక టెలిగ్రామ్ పంపారు. 'ఒప్పందానికి సర్వత్రా మద్దతు లభించింది. మీరు పిఎల్‌ఎ సైన్యాలను పంపండి. ఈ ప్రాంతంలోని విదేశీ శక్తులను పారద్రోలండి. టిబెట్‌లో ప్రజాతంత్ర మార్పు జరిగేందుకు మా వంతు పూర్తి సహకారాన్ని అందిస్తాం' అని దాని సారాంశం. ఆ తరువాత చైనా దలైలామాను తన తొలి నేషనల్ పీపుల్స్ కాన్ఫరెన్సుకు ఆహ్వానించింది. ఆయన దాన్నుద్దేశించి మాట్లాడారు. టిబెటన్లకు పూర్తి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలుండాలని చెప్పారు. దలైలామాను చైనా ప్రభుత్వం టిబెట్ స్వయం ప్రతిపత్తి నిర్వాహక కమిటీకి ఛైర్మన్‌గా నియమించింది.

17వ ఆర్టికల్ ఒప్పందంలో 11వ ఆర్టికల్‌లో పేర్కొన్నట్లుగానే చైనా తన కేంద్ర ప్రభుత్వ శాఖలను టిబెట్ ప్రజాతంత్ర పరివర్తనలో జోక్యం చేసుకోనివ్వలేదు. టిబెట్ స్థానిక ప్రభుత్వం ఆ ప్రక్రియను స్వతంత్రంగా, స్వచ్ఛందంగా పూర్తి చేయాలని, దానికి తన సహాయసహకారాలను ఇస్తానని ప్రకటించింది. ఆ మేరకు సహకరించింది. కానీ టిబెట్‌లోని పాలకవర్గాలు ఈ ఒప్పందానికి మోకాలడ్డారు. అమలు జరగనివ్వలేదు. పైపెచ్చు పురాతన వ్యవస్థను కొనసాగించాలంటూ, చైనా పిఎల్‌ఎ టిబెట్‌ను వదలాలంటూ, స్వేచ్ఛా టిబెట్ అంటూ పెద్ద ఎత్తున సాయుధ



ఇదీ అసలు వాస్తవం

- ఎన్.రామ్

మాటిమాటికి టిబెట్‌కు ఎందుకు వెళ్తున్నావు అని నన్ను అడుగుతున్నారు. వాస్తవాన్ని పరీక్షించేందుకు నేను వెళ్లాను. అక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. వాతావరణం చాలా కులాసాగా ఉంది. ఎవ్వరి మొహాల్లో కూడా బానిసకాలం నాటి ఛాయలు చూడలేదు. చైనీయులకు టిబెట్ ఓ మారుమూలదేశం. టిబెట్‌లో చైనీయులే అధికంగా ఉన్నారనే వాళ్లు ఫూల్స్. ఈ ప్రాంత జనాభా 2007లో 28.40లక్షలు ఉంటే అందులో 92శాతం మంది టిబెటన్లే ఉన్నారు. ఒకవైపు ప్రపంచమంతా సంక్షోభంలో కూరుకుపోతుంటే టిబెట్ 10శాతం వృద్ధిరేటుతో ముందుకు వెళ్తోంది.

నాటి- నేటి టిబెట్

1959కి ముందు టిబెట్‌లోని 38శాతం కుటుంబాలకు టీ అంటేనే తెలీదు. 51శాతం మంది వెన్నను కొనుక్కోలేకపోయేవారు. 75శాతం మంది టిబెటన్లు కలుపుమొక్కలను చిక్కుడు పిండిలో కలుపుకుని తినేవారు. ఎందుకంటే అప్పుడు 'ఫ్యూడల్ లామా' మార్కు బానిసత్వం ఉండేది. 1959లో సంభవించిన ప్రజాతంత్ర మార్పుతో భూస్వామ్య వ్యవస్థ రద్దయిపోయింది. దీంతో టిబెట్ పూర్తిగా మారిపోయింది.

- **1959లో జిడిపిలో తలసరి ఆదాయం 142యువాన్లుగా ఉంటే, 2008లో 13,861యువాన్లకు పెరిగింది.**
- **1978 నుంచి పశువుల కాపర్లు, రైతుల తలసరి ఆదాయం సాలీనా 10.1శాతం పెరుగుతూ వచ్చింది.**
- **టిబెటన్ రైతుల నివాస, ఉత్పత్తి అభివృద్ధి కోసం అక్కడి ప్రభుత్వం ఏటా 12వేల యువాన్ల నుంచి, 25వేల యువాన్ల మేర సబ్సిడీలు ఇస్తోంది.**
- **ప్రతి వంద మందిలో 55మందికి ఫోన్లున్నాయి.**
- **పట్టణ ప్రాంత ప్రజానీకం కొనుగోలు శక్తి 1978తో పోలిస్తే 21రెట్లు పెరిగి 12,482యువాన్లకు చేరింది.**
- **ఆయుప్రమాణం 35.5 ఏళ్ల నుంచి 67ఏళ్లకు పెరిగింది. ప్రస్తుతం టిబెట్‌లో 13,581మంది 80 నుంచి 99 మధ్య వయస్సువారున్నారు. అలాగే 60 మంది పైగా వందేళ్లు దాటినవారున్నారు.**
- **1959లో స్థానిక జిడిపి 174మిలియన్ల యువాన్లు కాగా, ఇప్పుడు 39.591బిలియన్ యువాన్లకు పెరిగింది.**
- **1994 నుంచి వార్షిక వృద్ధి రేటు 12.8శాతంగా కొనసాగుతోంది.**

తిరుగుబాటును లేవనెత్తారు. ఒప్పందం రాసుకుని అప్పటికి ఎనిమిదేళ్లు అయ్యింది. అయినా చైనా స్వచ్ఛంద పరివర్తన, పునర్నిర్మాణం కోసం ఎదురుచూసింది. సాయుధ తిరుగుబాటుదారులు చైనా ఓర్పును బలహీనతగా భావించి క్యాంపుల మీద దాడులు చేశారు.

ఒకవైపు చైనా నేతలతో తాను తీవ్రంగా కృషి చేస్తున్నట్లు లేఖలు రాసిన దలైలామా, మరోవైపు ఈ తరహా తిరుగుబాటుకు వ్యూహం రచించారు. దీనికి చైనా వ్యతిరేక శక్తులు పూర్తి సహాయసహకారాలు అందించాయి. టిబెటన్ పీఠభూమిలోకి అనేక గూఢచార విమానాలు చొచ్చుకువచ్చాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని తిరుగుబాటుదార్లకు అందించాయి. శిక్షణ కూడా ఇచ్చాయి. లాసా నుంచి పిఎల్ఎను తరిమేస్తే అక్కడ ఉండాలని, లేకపోతే ఇండియా పారిపోవాలని దలైలామా వ్యూహం రూపొందించుకున్నారు. తనపై పీపుల్స్ ఆర్మీ విషప్రయోగం చేయబూనుకుంటున్నదని అయిదువేల మంది సాయుధ తిరుగుబాటుదారులను లాసాకు రప్పించి విధ్వంసం సృష్టించారు. అప్పటిదాకా ఓర్పుగా ఉన్న చైనా ప్రభుత్వానికి స్థానిక టిబెటన్లు పూర్తిగా సహకరించారు. వేలాదిమంది సెర్ఫులు, మధ్యతరగతి ప్రజానీకం, మార్పు కోరుకునే అన్ని తరగతుల ప్రజానీకం పిఎల్ఎతో కలిసి వచ్చారు. 1000 మందితో ఉన్న పిఎల్ఎ బలగం ప్రజల మద్దతుతో సాయుధ తిరుగుబాటును కేవలం రెండు రోజుల్లో, పూర్తి స్థాయిలో అణిచివేయగలిగింది. ఇదే అదనుగా లామా టిబెట్ నుంచి పారిపోయి, భారతదేశంలో తలదాచుకున్నారు.

మారిన టిబెట్

తిరుగుబాటును అణిచివేసిన మరుక్షణమే అక్కడి ఖాసా రాజ్యాన్ని, దాని సాయుధ బలగాన్ని, కోర్టులను, జైళ్లను చైనా రద్దు చేసింది. క్రూరమైన శిక్షలను విధింపచేసే టిబెటన్ కోడ్‌ను కూడా రద్దు చేసింది. ఈ పనిచేసే ముందు చైనా చాలా జాగ్రత్తగా ప్రజలందరి మద్దతును కూడగట్టేందుకు అన్ని రకాల చర్యలూ తీసుకుంది. దీంతో దాదాపు 10లక్షలమంది సెర్ఫులు తమ జీవితాలకు తామే మాస్టర్లయ్యారు. 'ఇంతకు ముందు వరకు నా శరీరం వేరే వాళ్ల ఆధీనంలో ఉండేది. ఇప్పుడు నా అదుపులోకి వచ్చింది' అని సెర్ఫులు గర్వంగా చెప్పుకునేవారు. సెప్టెంబర్ 21,1959న భూస్వామ్యవిధానాన్ని రద్దుచేస్తూ టిబెటన్ స్వయంప్రతిపత్తి ప్రభుత్వం ఓ ఆర్డినెన్సును జారీ చేసింది. అప్పటి నుంచి సెర్ఫులు భూమికి హక్కుదారులుగా మారారు. 1300 మంది సెర్ఫు యజమాన్యాల నుంచి 900000ల మ్యూల భూమిని, 8,20,000 పశుసంపదను సెర్ఫులకు పంచేందుకు చైనా ప్రభుత్వం 45 మిలియన్ల యువాన్లను వెచ్చించింది. టిబెట్ భాషను గౌరవించింది. నిర్బంధ విద్య అమలయ్యే తొమ్మిదో తరగతి వరకు టిబెట్ భాషలోనే కచ్చితంగా చదవాలనే నిబంధన విధించింది. ఇప్పటికీ 95శాతం జనాభా పురాతన టిబెటన్ తెగలే ఇక్కడ నివసిస్తున్నాయంటే వీటి పరిరక్షణకోసం చైనా ఎంత జాగ్రత్త తీసుకుందో అర్థమవుతోంది. అంతేకాదు ఇక్కడ ఫ్యాక్టరీలు నిర్మిస్తోంది. మౌలికవసతులన్నింటినీ శరవేగంగా నిర్మిస్తోంది. మొత్తానికి 50ఏళ్లలో నవ టిబెట్ రూపకల్పన దిగ్విజయంగా జరిగిపోతోంది. ★

దలైలామా కపట నాటకాల వెనుక

మతాచార్యుల నీడన ఉండాల్సిన టిబెట్ ప్రజాతంత్రయుతమైన పద్ధతిలో పరివర్తన చెందడం దలైలామాకు, పాత పాలకవర్గాలకు ఎంత మాత్రమూ ఇష్టం లేదు. పైపెచ్చు కమ్యూనిస్టు చైనాను ఏదో రకంగా ఇబ్బందుల పాల్జేయాలనే విదేశీ శక్తులు ఆయనకు తోడ్పాటు అందిస్తూనే ఉన్నాయి. అందుకే ఒలింపిక్ టార్చి ర్యాలీ ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నప్పుడు లాసాలో కృత్రిమ అల్లర్లు సృష్టించి ప్రపంచవ్యాప్తంగా చైనాను అభాసుపాలుచేయాలని లామా, చైనా వ్యతిరేక శక్తులు వ్యూహాన్ని రచించి అమలు చేశాయి. అయితే టిబెటన్ల శ్రేయస్సు దృష్ట్యా చైనా ఎటువంటి తొందరపాటును ప్రకటించలేదు. ఓపికతో వ్యవహరించింది. లామాలు టిబెట్‌లో ఎలాంటి రాజ్యాన్ని కోరుకుంటున్నారో, 1959 తరువాత టిబెట్ ఎలా మారిందో లోకానికి చాటి చెప్పింది. లామాల కపటనాటకాలకు తెర దించింది.



విజ్ఞాన వీచిక

మూసుకోనున్న నింగినేత్రం

ఒక పక్క హబుల్ జీవితం ముగించబోతుండగా, శాస్త్రవేత్తలు మరో టెలిస్కోపుని సిద్ధం చేస్తున్నారు. జేమ్స్ వెబ్ టెలిస్కోపు కూడా హబుల్ లాగా అంతరిక్షంలో పరిభ్రమిస్తూ విశ్వంతరాళాల సమాచారాన్ని మనకి అందిస్తుంది. హబుల్ ఎక్కడ వదిలేసిందో అక్కడి నుండి జేమ్స్‌వెబ్ టెలిస్కోపు కొనసాగిస్తుంది. అయితే హబుల్‌కి ప్రత్యామ్నాయంగా ఈ కొత్త టెలిస్కోపుని నిపుణులు చూడటం లేదు. హబుల్ ఇది కనసాగింపే, దానికి వారసురాలే అంటున్నారు. ఇలా హబుల్‌కి వీడ్కోలు పలికిన అట్లాంటిస్ స్పేస్ షటిల్ కూడా మరో ప్రత్యేకత సంతరించుకుంది.

- డాక్టర్ కాకర్లమూడి విజయ్

అంతరిక్షంలో నేత్రంగా పేరొందిన హబుల్ టెలిస్కోపు భవిష్యత్తు ఇక 'మన' చేతుల్లో లేదు. ఆకాశంలో పరిభ్రమిస్తూ విశ్వం తాలూకు విశేషాలను చిత్రాలలో నిక్షిప్తం చేసి భూమికి పంపే ఉద్దేశంతో 1990లో హబుల్‌ని పంపారు. అయితే పంపినప్పుడే పొరపాటు జరిగింది. దాని దర్పణం ఒకటి సరిగ్గా 'పాలిష్' చెయ్యక, అసలు ఏ వుద్దేశంతో పంపబడిందో, అది నెరవేరని పరిస్థితి ఏర్పడింది. కానీ విజ్ఞానం వెనకడుగు వేయలేదు. నిపుణుల బృందం 1993లో స్పేస్ షటిల్‌లో హబుల్ దగ్గరికి వెళ్లి, అవసరమైన రిపేర్లు చేసి, టెలిస్కోపుని పని చేసేలా అమర్చి తిరిగివచ్చారు.

ఆ తరువాత హబుల్ తన ప్రయోజనాన్ని దాదాపు 19 సంవత్సరాలపాటు కాపాడుకుంటూ వచ్చింది. ఈ ప్రస్థానంలో హబుల్ ఎన్నో అద్భుతమైన విశ్వ విశేషాలను చిత్రరూపంలో మనకు అందించింది. అంతవరకూ కనీసం వూహకు కూడా అందని అద్భుత దృశ్యాలను చూపింది. పన్నెండు బిలియన్ కాంతి సంవత్సరాల దూరాల గెలాక్సీలను చిత్రీకరించింది. గత సెప్టెంబరులో హబుల్‌కి మరో సమస్య వచ్చిపడింది. కొన్ని ఎలక్ట్రానిక్ సమస్యలు తలెత్తాయి.

హబుల్‌ని డిస్కవరీ షటిల్ ద్వారా భూమికి 563 కిమీ ఎత్తున ప్రవేశపెట్టారు. అప్పటి నుండి అది సుమారు 97000 కంటె ఎక్కువ సార్లు భూప్రదక్షిణాలు చేసివుంటుంది. భూవాతావరణం నుండి చూడడానికి అసాధ్యమైన ఎన్నో నక్షత్రాలను చూసే వీలు కల్పించింది. విశ్వం ఎంత వేగంగా వ్యాపిస్తుందో కచ్చితమైన లెక్కలు కట్టడానికి హబుల్ తోడ్పడింది.

మరో విశేషమేమిటంటే హబుల్‌కి మరమ్మతులు చేయడానికి శాస్త్రవేత్తలు అంతరిక్షంలోకి వెళ్లే వీలుంది. ఇప్పటివరకూ అటువంటి మరమ్మతు యాత్రలు అయిదు జరిగాయి. చిట్ట చివరిది ఈ నెలలోనే జరిగింది. కానీ 2003లో జరిగిన కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదం కారణంగా అయిదవ యాత్రని నిలిపివేశారు. అయితే ప్రోత్సాహకర ప్రజాభిప్రాయం, చర్చల అనంతరం నాసా అయిదవ హబుల్ యాత్రను పునః పరిశీలించింది. అందుకు అనుగుణంగా మే 2009 లో అట్లాంటిస్ స్పేస్ షటిల్ 'చివరి' హబుల్ మరమ్మతు కార్యక్రమాలు చేపట్టారు. మే 11న వెళ్ళిన బృందం రిపేర్లు పూర్తి చేసి, విజయవంతంగా, 'సురక్షితంగా' మే 24 భూమిని చేరుకుంది.

హబుల్‌ని చేరడం అట్లాంటిస్‌కు ఇదే ప్రథమం. ఇంతకు ముందు 'డిస్కవరీ' రెండుసార్లు, కొలంబియా, ఎండీవర్ చెరోసారి హబుల్ దగ్గరకి వెళ్లి వచ్చాయి. కొలంబియా, ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని నాసా 'ఎండీవర్' ని కూడా సిద్ధం చేసి పెట్టుకుంది. ఒకవేళ ఊహించని సమస్య గానీ, ప్రమాదం గానీ అట్లాంటిస్‌కి సంభవిస్తే వెంటనే ఎండీవర్‌ని పంపి శాస్త్రవేత్తలను తీసుకురావాలని నిర్ణయించింది. అదృష్టవశాత్తూ అవసరం రాలేదు.



ఈ తాజా రిపేర్ల తరువాత హబుల్ జీవితం మరికొంత కాలం పొడిగించబడింది. ప్రస్తుత అంచనాల ప్రకారం హబుల్ టెలిస్కోపు కాలం 2014 వరకూ పని చేయవచ్చు. అంతకు ముందే ఎవైనా సమస్యలొచ్చినా, ఇక వాటిని పరిష్కరించేందుకు నాసా ప్రణాళికలు ఏవీ వేయలేదు. కానీ మరో యాత్ర చారిత్రాత్మకమైన హబుల్‌ని 'డీఆర్బిట్' - అంటే పరిభ్రమణం నుండి తొలగించడానికే. ఒక దశాబ్ద కాలం పాటు పని చేస్తుందనుకున్న పరికరం రెండు దశాబ్దాలు దాటి పనిచేయడం కూడా విశేషమే.

ఒక పక్క హబుల్ జీవితం ముగించబోతుండగా, శాస్త్రవేత్తలు మరో టెలిస్కోపుని సిద్ధం చేస్తున్నారు. జేమ్స్ వెబ్ టెలిస్కోపు కూడా హబుల్ లాగా అంతరిక్షంలో పరిభ్రమిస్తూ విశ్వంతరాళాల సమాచారాన్ని మనకి అందిస్తుంది. హబుల్ ఎక్కడ వదిలేసిందో అక్కడి నుండి జేమ్స్‌వెబ్ టెలిస్కోపు కొనసాగిస్తుంది. అయితే హబుల్‌కి ప్రత్యామ్నాయంగా ఈ కొత్త టెలిస్కోపుని నిపుణులు చూడటం లేదు. హబుల్ ఇది కనసాగింపే, దానికి వారసురాలే అంటున్నారు. ఇలా హబుల్‌కి వీడ్కోలు పలికిన అట్లాంటిస్ స్పేస్ షటిల్ కూడా మరో ప్రత్యేకత సంతరించుకుంది.

నాసా తన స్పేస్ షటిల్ ప్రోగ్రాంని నిలిపి వేయనుంది! వచ్చే ఏడాది నుండి స్పేస్ షటిల్ కార్యక్రమాలను నిలిపివేయాలని నిర్ణయించినా, తాజాగా రెండున్నర బిలియన్ల ఆర్థిక సాయంతో మరో ఏడాది పాటు ఆ కార్యక్రమాలను పొడిగించాలని తీర్మానించారు. అయితే ఈ పొడిగింపులో కేవలం మరోసారి మాత్రమే షటిల్ యాత్ర జరగవచ్చు.

ఏది ఏమైనా, అంతర్జాతీయ అంతరిక్ష సంవత్సరంలో హబుల్‌కి ప్రాణదానం చేయడం విశేషం రాబోయే టెలిస్కోపులు మనకున్న విశ్వ అవగాహనకు మరెంత వివరాలను జోడిస్తాయో వేచి చూడాల్సిందే.

★

పొట్లకాయ పచ్చడి

కావాల్సిన వస్తువులు

పొట్లకాయ: మోచెయ్యి ప్రమాణంలో వుండాలి
కొబ్బరి- చెక్కలో సగం
పచ్చిమిర్చి- 4
పసుపు- చిటికెడు
ఉప్పు- చాలినంత
ఆవాలు- కొంచెం
జీలకర్ర- కొంచెం
మినపప్పు- టీ స్పూన్
నూనె- 2 టీ స్పూన్లు
పెరుగు - కప్పు
కరివేపాకు- 2 రెబ్బలు

చేసే పద్ధతి:

పొట్లకాయ పొట్టు తీయాలి. చాకుతోగాని కత్తితోగాని, గీరితే పొట్టు పోతుంది. దానిని ముక్కలుగా కోసి కొంచెం నూనెలో కొద్దిసేపు వేయించాలి. పెరుగు ఒక పాత్రలో వుంచి అందులో పసుపు, ఉప్పు, కొబ్బరి కోరు కలపాలి. నూనెలో పచ్చిమిర్చి ముక్కలు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేయించి అందులో పొట్లకాయ ముక్కలు వెయ్యాలి. తర్వాత పెరుగు పొయ్యాలి. అన్నీ కలిపి కాసేపు వుడికించి దింపెయ్యాలి. కారం ఎక్కువగా కావలసనవారు పొడికారం కూడా వేసుకొంటే కారంగా వుంటుంది. ఈకారం పెరుగులోనే కలిపెయ్యివచ్చు.



వెలక్కాయ పచ్చడి

కావాల్సిన వస్తువులు

పచ్చి వెలక్కాయ- 1
పచ్చిమిర్చి- 6
ఎండు మిర్చి-2
జీలకర్ర-కొంచెం
మినపప్పు- 1 టీస్పూన్
నూనె- 1 టీ స్పూన్
ఉప్పు- చాలినంత

చేసే పద్ధతి:

మినపప్పు, ఎండుమిరపకాయలు, జీలకర్ర, పచ్చిమిర్చి నూనెలో వేయించి రోట్లో వేసి మెత్తగా కుమ్మాలి. వెలక్కాయ పగలగొట్టి అందులో గుజ్జు తీసి అన్నీ కలిపి రోట్లో వేసి కుమ్మాలి. ఉప్పు కలిపి ఇలా కుమ్మితే పచ్చి వెలక్కాయ పచ్చడి తయారయిపోతుంది. వెలక్కాయ మరీ మెత్తగా కుమ్మ కూడదు. కొంచెం కచ్చా పచ్చాగా వుంటేనే మంచిది. అన్నంలో, దోసెల్లోను తినడానికి బాగుంటుంది.

ఉల్లిపాయ పచ్చడి

కావాల్సిన వస్తువులు

ఉల్లిపాయలు- 6
పచ్చిమిర్చి- 6
టమేటోలు- 1
ఉప్పు- కొంచెం, ఆవాలు- కొంచెం
జీలకర్ర- కొంచెం
నూనె- 2 టీ స్పూన్లు
పెరుగు- అరకప్పు
కరివేపాకు- 2 రెబ్బలు

చేసే పద్ధతి

ఉల్లిపాయ వలిచి చితక్కొట్టాలి. టమేటోలు ముక్కలు కోసుకోవాలి. నూనెలో ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, పచ్చిమిర్చి వేయించాలి. ఈ వేపుడులో ఉల్లిపాయ గుజ్జు, టమేటో ముక్కలు వేసి ఉప్పు కలపాలి. కాసేపు వుడికిన తర్వాత దింపెయ్యవచ్చు. తర్వాత పెరుగు కలపాలి. ఇదే మరోవిధంగా చెయ్యవచ్చు. నూనెలో ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేయించి వుంచాలి. తర్వాత అన్నీ కలిపి మెత్తగా నూరుకోవాలి. తర్వాత పెరుగు కలిపి ఒక పాత్రలో వుంచుకోవాలి.

ఈ పచ్చడి అన్నంలో కలుపుకోడానికంటే బిర్యానీ, పలావులో నంజుకోవడానికి బాగుంటుంది.





వాక్కాయ పచ్చడి

కావాల్సిన వస్తువులు

వాక్కాయలు-2 కప్పులు
ఎండుమిర్చి- 10
ఆవాలు- 1 టీ స్పూన్
ధనియాలు- 1 టీ స్పూన్
నూనె- 2 టీ స్పూన్లు
జీలకర్ర- కొంచెం
ఉప్పు- చాలినంత

చేసే పద్ధతి:

వాక్కాయలు శుభ్రంగా కడిగి మధ్యగా కోసి పప్పు తియ్యాలి. లేదా నీళ్ళలో వుడికించి పిసికినా పప్పు బయటికి వస్తుంది. పచ్చివిగా తీస్తేనే రుచి బాగుంటుంది. కాస్త నూనెలో ఎండుమిర్చి వేయించి మెత్తగా నూరాలి. ఆవాలు, జీలకర్ర, ధనియాలు వేయించి అందులో వాక్కాయ ముక్కలు లేదా గుజ్జు వేసి కాసేపు వుంచాలి. తర్వాత ఉప్పు కలిపి మెత్తగా నూరితే పుల్లగా తినడానికి బాగుంటుంది. అన్నంలో కలుపుకోడానికి, ఇడ్లీ దోసెలు లాంటి వాటితో తినటానికి వాక్కాయ పచ్చడి బాగుంటుంది.

క్రైమ్ కథ

శిక్షణ

- యర్నాగుల సుధాకరరావు

"రాహుల్ ఆరోజు వేకువజామున మీర్జాను చంపడం నేను కళ్లారా చూశాను. సాక్షులకోసం పోలీసులు ఎంతగానో వెతికారు. చూసేవారు లేనందున కేసు నత్త నడక నడిచి ఆగిపోయింది. అసలు హంతకుడు ఎవరో తెలియకుండా పోయింది. హంతకుడైన రాహుల్‌నే హతుడు మీర్జా కుటుంబీకులు నమ్ముతున్నారు. అతడిని తీసుకుని పోలీసులవద్దకు పదేపదే వెడుతున్నారు. తలచుకుంటే నాకు ఎంతో బాధగా ఉంది" చెప్పి తల గట్టిగా విదిలించాడు శ్యామ్.

'రేయ్ శ్యామ్! నీకు ఇదివరలో చాలాసార్లు చెప్పాను. నీవు చూసిన హత్య పొగమంచులో నీకు తప్ప వేరెవ్వరికి కన్పించకపోవచ్చు. రోడ్డుమీద జరిగిన హత్య. రాహుల్‌నే నీవు చూసావు. ఎందుకంటే మన కళ్లెదుటే పదేపదే తిరిగేవ్యక్తి అతడు ఎలాఉన్నా నీవు ఇట్టే పోల్చుకోగలవు. కానీ, రాహుల్ చంపాడని నీవు పోలీసులకు చెబితే ఇంకేమైనా ఉందా? అతడి కుటుంబ సభ్యులు అదోలా ఉంటారు. ఏచిన్న తగువు అయినా కత్తులు, బాకులతో దిగిపోతుంటారు.వాళ్లంటేనే మన కాలనీలో అందరికి భయం. నిన్ను నన్ను కలిపి చంపేస్తారు. వాడి విషయం ఎక్కడా చెప్పకు. ఈసారి ఊరుకోను" తండ్రి కోపంగానే హెచ్చరించాడు.

"నేను ఆవిషయం వదిలేశాను. పోలీసులే ఈరోజు కాలనీకి వచ్చి మార్నింగ్‌వాక్ వెళ్లినవాళ్లను మరోసారి అడిగారు. నన్నూ అడిగారు. నేను వాకింగ్ మానుకున్నానని చెప్పాను"

"అన్నట్లు ఈముసలి డాబర్‌మన్‌డాగ్‌ను ఎక్కణ్నించో తెచ్చి పెంచుతున్నావంట ఎందుకురా? అది ఎవరినైనా కరిచిందంటే లేనిపోని తగవులు. దాన్ని ఎక్కడ్నించి తెచ్చావో అక్కడ వదిలేయ్"

శ్యామ్ ఆమాటలకు బదులీయకుండా తన చేతిలో గొలుసును గుంజుకుంటున్న డాబర్‌మన్‌ను ఈడ్చుకుంటూ రోడ్డెక్కాడు.

అప్పుడే కారులో మీర్జా భార్యా కొడుకు వెడుతూ కన్పించారు. పక్కనే కారు ఆగింది. "బేటా ఎవరైనా కుక్కను పెంచితే చిన్నప్రాయంలో తెచ్చి పెంచుతారు. మరి నీవేమి ఇలా చావుకుకూర్చున్న కుక్కను పెంచుతున్నావు" మీర్జా భార్య అడిగింది.

"మాఁ! ఇది ఎందరో హంతకులను దొంగలను పట్టుకున్నదంట. పోలీస్ డ్యూటీలో రిటైర్ అయిపోయిందని హోమ్‌కి పంపేసారు. కొంచెం డబ్బిస్తే నాకిచ్చేసారు. దీనికి రకరకాల ట్రయినింగులు ఇచ్చిఉన్నారు. వాటిని మనం అధ్యయనం చేస్తే వేరే కుక్కలకు నేర్పవచ్చు."

"మాఁ! ఇది ఎందరో హంతకులను దొంగలను పట్టుకున్నదంట. పోలీస్ డ్యూటీలో రిటైర్ అయిపోయిందని హోమ్‌కి పంపేసారు. కొంచెం డబ్బిస్తే నాకిచ్చేసారు. దీనికి రకరకాల ట్రయినింగులు ఇచ్చిఉన్నారు. వాటిని మనం అధ్యయనం చేస్తే వేరే కుక్కలకు నేర్పవచ్చు."

ఆమె నవ్వేసింది. "నువ్వు ఏదో ఒకరోజు ఏదో ఒకటి సాధిస్తావు. నీ చదువు, నీ ర్యాంకులు ఊరకపోవుకదా!" ఆమె మెచ్చుకుంటుండగానే కారు కదిలిపోయింది. కారు కనుమరుగయ్యే వరకు చూశాడు శ్యామ్.

"మీర్జా అచ్చా ఆద్మీ. ఆయన భార్య హస్రత్‌బేగమ్ బహుత్ అచ్చా. వారికి న్యాయం చేయాలి. అందుకే ఈముసలి కుక్క" అని గొణుక్కుని లోలోపల నవ్వుకున్నాడు.

డాబర్‌మన్‌ను వదిలేసి వచ్చేయమని తండ్రి నిత్యం పోరుతునే ఉన్నాడు. దాన్ని తానుగా గొలుసు వదిలేస్తే పారిపోతుంది కానీ, శ్యామ్‌ను తప్పితే వేరెవ్వరిని దగ్గరికి రానీయడంలేదు.

"రేయ్ ఏదో జాబ్ చూసుకోకుండా కుక్కలు నక్కలు పెంచడం ఏమిట్రా? అన్నట్లు నువ్వు కాలనీలో డస్టబిన్‌ల్లో పారేసిన వస్తువులు తెచ్చి ఈదిక్కుమాలిన కుక్కకు వాసన చూపించి వదిలితే అది ఆ డస్టబిన్ వద్దకు వెడుతోందట మీఅమ్మ చెప్పింది. ఎందుకొచ్చిన పనులు వదిలేయ్ రా! దాని అరుపు కర్ణకఠోరంగా ఉంది" తండ్రి వేకువజామునే కొడుకుపై కారాలు మిరియాలు నూరసాగాడు.

అంతలోనే పోలీసులు వచ్చారు. "ఇక్కడ శ్యామ్ ఎవరు? మీదగ్గర మాపోలీస్ కుక్క ఉందట. దాన్ని ఒకసారి చూపించండి" అని బిలబిలమని లోపలకి వచ్చారు.

శ్యామ్ కుక్కను పోలీసులకు గొలుసుతో అందించాడు.

"నువ్వు మాతో బయల్దేరు. ఇది మీర్జా హత్యకేసులో హంతకుడిని పసిగట్టలేకపోయింది. ముసల్ది అయిపోయింది. దీన్ని విధుల నుంచి తప్పించేసాం. నువ్వు ముచ్చటపడి తెచ్చావు. అయితే దీన్ని మాకానిస్టేబుల్ గమనించాడంట. ఇది తరుచు మీర్జా ఇంటివైపు చూసి పదేపదే అరుస్తోందట. మాకు మీర్జాను చంపిన హంతకుడు దొరకకుండా పోయాడు. ఇదేమైనా పసిగట్టిందేమోనని వచ్చాం" గుక్క తిప్పకుండా చెప్పాడు.

"మీర్జాను చంపినవాడు ఆఇంట్లో ఉన్నాడా సార్?" శ్యామ్ అయోమయంగా చూస్తూ అడిగాడు.

"ఒకసారి కుక్కను వదులు" చెప్పి ఇన్‌స్పెక్టర్ కుక్క గొలుసు విప్పించాడు. అంతే ఆ కుక్క పరుగులు తీసింది. దాని వెంటపడ్డారు పోలీసులు. అక్కడకి చేరువలో ఉన్న మీర్జా ఇంటికి దూసుకుని వెళ్లి అక్కడే ఉన్న రాహుల్ మీదపడింది. వెంటనే శ్యామ్ కుక్కను పట్టుకుని వెనక్కి లాగాడు. కుక్క మీదపడటం పోలీసులు రావడం ఇవన్నీ చూసాక రాహుల్ వారిని తోసుకుని పరుగులు తీసాడు. వెంటనే పోలీసులు తరిమి పట్టేసి వ్యాన్ ఎక్కించారు. కొద్దిపాటి ఇంటరాగేషన్‌తో మీర్జాను ఎందుకు చంపాడో ఒప్పేసుకున్నాడు. కేవలం డబ్బుకోసం చంపాడు. పదిలక్షలు బ్యాగ్‌తో ట్రయిన్ దిగి వస్తున్న మీర్జా వాకింగ్‌లో రాహుల్ కన్పిస్తే పట్టుకోమని ఇచ్చాడు. పొగమంచు కారణంగా రాహుల్ వెంటనే అక్కడ రోడ్డుపక్కన పడున్న విరిగిన సీసాను మీర్జాగొంతులో పొడిచి చీరేశాడు. అతడు అక్కడికక్కడే పడిపోయాడు. ఆదారిలో వెళ్లే శ్యామ్ చూశాడు. అప్పటికే డబ్బుతో రాహుల్ పారిపోయాడు.

శ్యామ్‌ను పోలీసులు ప్రశ్నించారు. "అర్ధరాత్రి ఫోన్‌లో చెప్పిన అజ్ఞాత వ్యక్తిని నేనే. నాకళ్లముందే రాహుల్ చంపడం చూసాను. అతడు నన్ను చూడలేదు. కక్షలకు దారి తీస్తుందని అతడిని పట్టివ్వడానికి మాఇంట్లోవారు ఒప్పుకోలేదు. రాహుల్ గడ్డం గీసుకునేటప్పుడైన చిన్న గాయాలకు దూదితో అద్దేవాడు. ఆరక్తపు దూదిపీసులను తెచ్చి మీర్జా ఇంటిలో మీర్జా వాడిన బూట్లపై పెట్టి కుక్కకు వాసన చూపించేవాడిని. అలాగే మీర్జా శవం పోస్టుమార్టమ్ అయ్యాక చుట్టబడిన రక్తపు మరకల బ్యాండేజిలు కొన్ని అప్పట్లో సేకరించాను. అందుకే మీర్జా ఇంటికి రాహుల్ ఎప్పుడు వచ్చినా కుక్క ఆవాసన ఏమాత్రం దాని ముక్కుకు సోకినా అరుస్తుండేది. నేను క్రిమినాలజీలో పీజీ చేసాను" అని చెప్పాడు.

పోలీసులు ముందు అవాక్కయినా తర్వాత అభినందించారు.

★

కవిత్వమ్

నీరుగారిపోతున్న ఆశలు

- పొత్తూరి సుబ్బారావు

ఎప్పటి నుండో
[illegible]క్షించుకొని కూర్చున్న
మబ్బులిప్పుడు
చినుకులు చిలకరించినా
పులకరించలేక పోతున్నాను
వీధిపాలయ్యే నీటి
విలువనెరిగి నిలువ చేసుకొనే
సామర్థ్యం లేనందుకు

ఎప్పటినుండో
స్తబ్దతగా నిలబడి వున్న
నదీమతల్లిప్పుడు
ఉప్పొంగి ప్రవహించినా
పరవశించలేక పోతున్నాను
పొరుగువారు క్రమంగా అడ్డుకట్టవేస్తుంటే
చేష్టలుడిగి నీళ్లు నములుతున్నందుకు

ఎప్పటినుండో
ఎండిపోయివున్న
బోరుబావినుండిప్పుడు
ఉవ్వెత్తున పాతాళగంగ ఎగిసిపడినా
ఉద్రూతలూగలేక పోతున్నాను
భూగర్భ జలాల నమ్ముకొని
ఆగర్భ శ్రీమంతులయ్యే
వ్యాపారవేత్తలనడ్డుకొనే శక్తి కరువైనందుకు

ఎప్పటినుండో
బీడుగా వుండిపోయిన అక్కడి నేలిప్పుడు
తొలకరి రాకతో కళకళలాడుతున్నా
ఆనందించలేక పోతున్నాను
ఆ ఊరికి తాగునీరందకున్నా
జోగునీరుతో జనాన్ని ముంచెత్తడాన్ని
అరికట్టలేక పోతున్నందుకు

నీటికోసం లేసిన వథకాలన్నీ
బహుళజాతి సంస్థల కక్కరకొచ్చి
బాటిల్స్ రూపంలో దర్శనమిస్తుంటే
నీరుగారిన ఆశలతో
ఎన్నాళ్లు గడపాలో ఇలా?

చింతిస్తున్నా... నేస్తం



- కటుకోర్ష్యుల రమేష్

మాటకూ మాటకూ మధ్య సంఘర్షణ
మనసెంత మధనపడుతుందో...
పగలంతా... తర్జన భర్జన
రేయంతా... సొంపనితనమే
కనురెప్పల్ని
బలవంతంగా మూసుకున్నా
మనసు కళ్లు
ఆవేదనా ఝరిలో
నిండా మునుగుతున్నాయి... రెప్పవాల్చకనే
ఎంత నచ్చచెప్పుకున్నా...
గుచ్చుకున్న గాయం మానదే
నిదురతల్లి కరుణించదే

తప్పొప్పుల్ని నెమరేసుకుంటే
కాలం వయసు కరిగిపోతుంది
నిరాశగా... నిస్పృహగా...
ఆవేశంలో జారిన మాటల్ని
మళ్లీ ఎలా వెనక్కు లాగేది
గుండెల నిండా నిండిన క్లేశం
ఖాళీ అయ్యేదెట్లా...!?

వాక్కుల శరం
హృదయ గోడల్ని
ఇలా చీల్చుతుందేమిటి?
ఆ క్షణం మౌనం వహిస్తే
ఎంత బాగుండేది...!
తొందరపాటుకు ఇప్పుడు చింతిస్తున్నా... నేస్తం!

చూద్దామా

ప్రకృతి ఒడి పరిశోధనా బడి

- బి. దివ్య



నేషనల్ హెర్బేరియమ్

గ్రేట్ బన్యన్ ట్రీ



తేజోపత్ర



రుద్రాక్ష

వేసవి సెలవుల్లో ప్రకృతి ఒడిలో సేద తీరాలనుకునే వారికి కలకత్తా బొటానికల్ గార్డెన్ ఎంతో ఉత్సాహాన్నిస్తుంది. ఎందుకంటే కలకత్తాలో చూడదగిన అందాలలో బొటానికల్ గార్డెన్ ఒకటి కనక. పైగా ఆగ్నేయ ఆసియాలోనే అతి పెద్దది, పురాతనమైన బొటానికల్ గార్డెన్‌గా ఇది పేరు సంపాదించుకుంది. 1786 జులై 6న గంగా (హుగ్లీ) నది పడమటి గట్టున కల్నల్ రాబర్ట్ కైడ్ దీనిని ప్రారంభించారు. గంగా నది ఒడ్డున కిలో మీటరు పొడవున గార్డెన్ విస్తరించిఉంది. అంతే కాదండోయ్ ఆసియాలోని అందమైన బొటానికల్ గార్డెన్‌లలో ఇది ఒకటని ప్రతీతి. దీనిని మొదట ఈస్ట్ ఇండియా కంపెనీ బొటానికల్ గార్డెన్‌గా, కంపెనీ బ్యాగాన్, కలకత్తా గార్డెన్, రాయల్ బొటానికల్ గార్డెన్ అని చాలా పేర్లతో పిలిచేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950లో ఇండియన్ బొటానికల్ గార్డెన్‌గా పేరు పెట్టారు. 1963 నుండి ఇది బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఉంది.

1400జాతులకి చెందిన 12000 వృక్షాలు, చిన్న చిన్న పొదలు అన్నీ కలిపి వేల సంఖ్యలో 25 విభాగాల్లో, గ్లాస్ హౌస్, గ్రీన్ హౌస్‌లలో పెంచుతున్నారు. వెదురు, నిమ్మజాతులు, వాటర్ లిల్లీ వంటి వాటి జర్మ్ ప్లాస్మ్ సేకరించడం వల్ల ప్రస్తుత పరిశోధనలతో పాటు భవిష్యత్ పరిశోధనలకు కూడా ఎంతో లాభదాయకం. ఈ బొటానికల్ గార్డెన్ మొత్తం 273 ఎకరాలలో ఉంది. చైనా నుండి టీ మొక్కలను తీసుకు వచ్చి మొట్టమొదట ఇక్కడే అభివృద్ధి చేసి అస్సాం, డార్జిలింగ్‌కు పంపించారు. డార్జిలింగ్ టీ ప్రపంచవ్యాప్తంగా ఎంత ప్రసిద్ధి చెందిందో అందరికీ తెలిసిందే కదా.

వృక్షమా? అరణ్యమా?

ఈ బొటానికల్ గార్డెన్‌లో మొదట చెప్పుకోవాల్సింది "గ్రేట్ బన్యన్ ట్రీ" గురించి. ఈ మర్రి చెట్టు ఇండియాలోనే అతి పురాతనమైనదిగా గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించుకుంది. ఇంతకీ దీని వయసెంతో తెలుసా? సింపుల్‌గా 254 సంవత్సరాలే. దీనికి 2880 ఊడలు అలా నేలను తాకుతూ ఉంటాయి. ఈ రెండు విషయాలకే అంతగా షాకవ్వకండి. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద మర్రిచెట్టు. అయితే 1864, 1867లో వచ్చిన పెను తుఫానుల కారణంగా చాలా వరకు దెబ్బతిందని 19వ శతాబ్దంలోని పుస్తకాల్లో పేర్కొన్నారు. దీని మొదలును

1925లో తొలగించారు. అప్పటికే దీని చుట్టుకొలత 1.7మీటర్లు. గాని ఊడలన్నీ నేలను తాకుతూ వుంటాయి. అలా అలా మొత్తం 14428చ. మీ. వరకు వ్యాపించాయి. దాంతో ఇది ఒక చెట్టులా కాకుండా చిన్న సైజు అరణ్యంలా ఉంటుంది. ఈ చెట్టు లోపలకు ఎవరూ వెళ్ళకుండా అడ్డుకునేందుకు ఫెన్సింగ్ నిర్మించారు. చెట్టు సైజుతో పోలిస్తే ఇది మాత్రం తక్కువ వుంటుందా! ఫెన్సింగ్ మొత్తం చుట్టుకొలత 450 మీటర్లే. దీని ఊడలన్నిటినీ కలిపి ముచ్చటగా స్మాల్ బన్యన్ ట్రీ' అని పిలుస్తారు.

మ్యాడ్ ట్రీ

ఉద్యాన విహారం-విజ్ఞాన సమాహారం

ఈ గార్డెన్‌లో ప్రధానంగా చెప్పుకోవాల్సిన ఇంకో విశేషం వుందండోయ్ ఆదే "చరక ఉద్యాన్". దీన్ని ప్రతీ సైన్స్ విద్యార్థి ముఖ్యంగా వైద్య విద్యార్థి తప్పక చూడవలసిందే. ప్రపంచం నలుమూలల నుండి అంతరించిపోతున్న 200 పైగా ఔషధమొక్కలను తీసుకువచ్చి ఇక్కడ పరిరక్షిస్తున్నారు. అంతేకాదండోయ్! వాటిని మరింతగా అభివృద్ధి చేస్తున్నారు. 1990లో అప్పటి బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు దీనికి శంకుస్థాపన చేశారు. మనం రోజూ ఉపయోగించుకునే పసుపు, అల్లం వంటి మొక్కల నుండి ఉష్ణ ప్రదేశంలో పెరిగే మిరియాలు, శీతల, ఎత్తైన ప్రదేశాలలో పెరిగే రుద్రాక్ష, తేజోపత్ర వంటివి వాటినీ పెంచుతున్నారు. సర్పగంధ, కర్పూర, అస్థి సంహారక, ఫిషర్‌పామ్ వంటి అరుదైన మొక్కలను కూడా పెంచుతున్నారండోయ్. ఇంకా డబుల్ కోకోనట్ ట్రీ, మ్యాడ్ ట్రీ, శివలింగ వృక్షం, బ్రెడ్ ఫ్రూట్ ట్రీ వంటివి కూడా దర్శనమిస్తాయి. ఇక్కడవున్న డబుల్ కోకోనట్ ట్రీ మొత్తం వృక్షజాతిలోనే పెద్ద కాయలనిస్తుంది. మ్యాడ్ ట్రీ ప్రత్యేకత చెప్పుకోకపోతే వెలితి మిగిలిపోతుంది. ఈ చెట్టు ఆకులు ఒక్కోటి ఒక్కో ఆకారంలో వుంటాయి. వీటికి ఒక నిర్దిష్టమైన ఆకారం అంటూ వుండదు. ఒక్కో ఆకు ఒక్కో విధంగా పిచ్చిగా పెరుగుతుండడం వలనే దానిని మ్యాడ్‌ట్రీ పేరొచ్చింది.

"చరక ఉద్యాన్"

ఇలా అనేక విశిష్టమైన మొక్కల పెంపకంతో పాటుగా ఇక్కడ వివిధ రకాల ఔషధాలను కూడా తయారు చేస్తున్నారు. భారతీయ వైద్య విధానం మరుగున పడిపోతున్న ఈ తరుణంలో ఈవిధంగా ఔషధమొక్కలను పరిరక్షించి, ఔషధ కల్పనల ద్వారా మన వైద్య విధానానికి పూర్వవైభవం తీసుకురావాలని ప్రయత్నించడం ప్రశంసనీయం.

ఫాదర్ ఆఫ్ బోటనీగా పిలవబడే సర్.విలియమ్ రోస్‌బర్గ్ దీనిని 20 సంవత్సరాలు పరిరక్షించారు. ఆయన చేసిన సేవలకు ప్రతీకగా ఒక మాన్యుమెంట్‌ను నిర్మించారు. ఈ చరక ఉద్యాన్‌లో 20మంది రీసెర్చి చేస్తుండటం విశేషం. ఇందులోనే సెంట్రల్ నేషనల్ హెర్బేరియమ్ కూడా ఉంది.

దీనికి పక్కనే మందార, సుగంధద్రవ్య మొక్కలు, లతలు, ఫెర్న్ జాతికి చెందిన అలంకరణ మొక్కలు వంటివి పెంచే 'నేషనల్ ఆర్కిడేరియమ్' కూడా ఉంది. చిన్న చిన్న మొక్కలతో నర్సరీ నడుపుతున్నారు. పర్యాటకులను ఆహ్లాదపరిచేందుకు బోట్ షికారు వంటివి ఉన్నాయి. అయితే మొక్కలకు వాటి శాస్త్రీయ నామము, వాడుక పేరు రెండూ ఒక చిన్న కార్డ్‌లా పెడితే సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా ఉండేది. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులను అనుమతిస్తున్నారు. కలకత్తాలో తొందరగా చీకటి పడిపోతుంది. అరణ్యం లాంటి ఆ వనంలో చీకటి పడ్డాక ఉన్నామంటే చాలా ప్రమాదం. అందుకని సాయంత్రం 4 నుండి గార్డులు గార్డెన్ మొత్తం తిరుగుతూ సందర్శకులందరినీ బయటికి పంపేందుకు జాగ్రత్త తీసుకుంటారు. ఇన్ని విశేషాలు ఉన్న ఈ గార్డెన్‌కు ప్రవేశ రుసుము కేవలం 5రూ॥లు ఉండటం అన్నిటికన్నా విశేషం. ప్రభుత్వ నిర్వహణలో ఉండటం వల్లనే ఇంత తక్కువకు ప్రవేశం లభిస్తోంది. దీన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని అక్కడ అధికారులు చెప్తున్నారు. భవిష్యత్తులో ఇది మరింత శోభాయమానంగా పర్యాటకులను ఆకట్టుకుంటుందని ఆశిద్దాం.

★

ఫిషర్‌పామ్

కొత్త పుస్తకాలు

అమెరికాలో భారతీయ సంస్కృతి



అమెరికాలో భారతీయ సంస్కృతి (హిందూ అమెరికా)
రచన : ఆంగ్లమూలం చమన్‌లాల్
అనువాదం : డా॥ నూతి విక్రమార్క
సంపాదకులు : శ్రీమతి నూతి ఇందిరా విక్రమార్క
వెల: రూ. 210/-, పేజీలు : 377.
ప్రతులకు : శ్రీమతి నూతి ఇందిరా, ప్లాట్ 61/ఏ,
శ్రీనివాసపురం కాలనీ, వనస్థలిపురం,
హైద్రాబాద్ -70.
ప్రతులకు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

'నరజాతి చరిత్ర సమస్తం దరిద్రులను కొల్చుకు తినడం' అని శ్రీశ్రీ ఎప్పుడో విన్నవించారు. చరిత్ర దాని పుట్టుపూర్వోత్తరాలు -పరిశోధనల' గురించి అంతో ఇంతో ఆసక్తి వున్న పాఠకులకు నచ్చే పుస్తకం 'అమెరికలో భారతీయ సంస్కృతి'. ఆంగ్లమూలం హిందూ అమెరికా ... రచయిత చమన్‌లాల్. అనువదించిన ఓపిక, అపార కష్టంతో పుస్తక రూపాన్నిచ్చిన వారు కీర్తిశేషులు డా॥ నూతి విక్రమార్క. శ్రమతో పుస్తకరూపంలో అందించిన కృషి వారి శ్రీమతి నూతి ఇందిరాది. అమెరికాను కనుగొన్న ఘనత 'కొలంబస్' మహనీయుడిదని సగటు పుస్తక జ్ఞానం ఉన్నవారు అనుకుంటారు. ఠాఠ్... అదంతా అవాస్తవం. ఆ ఘనత మన భారతీయులదే అని ఘంటాపదంగా వక్కాణించి ప్రామాణిక నిరూపణలలో 377 పేజీల నిండా మరుగున పడ్డ చరిత్ర వాస్తవికతతో పాటు పునర్వ్యక్తీకరించబడ్డ ప్రాచీన దేవాలయాలు, పౌరాణిక గాథలు జీవత విధానాలు, ఇతరులతో భారతీయ పద్ధతులు అడుగడుగునా దర్శనమిస్తాయి. కొలంబస్ అమెరికాను కనుకొన్నప్పుడున్న తొలి వాస్తవ్యులు ఇజ్రాయిల్‌లోని లోస్ట్ తెగవారనీ, కాదు -చరిత్రకందని కాలం నుండే ఆసియా నుండి వచ్చిన వారనీ ఎన్నో సిద్ధాంతాల గురించి చెప్పారు రచయిత. ప్రసిద్ధ పరిశోధనాకర్తవైన హెవిట్, మెకంజీ, టోడ్ పోకెక్, మిసెస్ నట్టల్ వాంటి వారు కూడా అమెరికా నాగరికతమీద అలనాటి భారతీయ సంస్కృతి ప్రభావం ప్రస్ఫుటంగా ఉందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి చిహ్నాలు, అలనాటి నౌకానిర్మాణ దక్షత, మన దేవాలయాల ఆచార వ్యవహారాల గురించి విపులమైన చర్చ ఉంది. అలనాటి వ్యవహార భాష క్విచూ అనీ శబ్దకోశం నిరూపిస్తుంది. అలనాటి భారతీయ నావికులు, బౌద్ధ మత ప్రభావం, అమెరికా భారతీయ దేవతల ఉనికి ముఖ్యంగా శివుడు గణేష్, ఇంద్రుడి పూజ పునస్కారాలు బెంగాలీ పండుగ అమెరికాలో భారతీయ ప్రత్తి పంట ఇలాంటివన్నీ చదవడం కాస్త ఆశ్చర్యంగానూ, కాస్తంత కుతుహలంగానూ భావించక తప్పదు. మెక్సికన్లలో అలనాడే లక్ష్మీ మర్యాదలు పాటించే వారనే వాదం ఓహెూ అన్పిస్తే మన భారతీయ వంటల్లోని చపాతీ - వెన్నలో గోలించిన మిరపకాయలు - పప్పు దాదాపు రెండు డజన్ల తీపి వంటకాల ముచ్చట ఆహా అన్పిస్తుంది. అవీ ఇవీ అననేల? మన సర్వరోగ నివారిణి మూలికల దగ్గర్నించి మాంత్రికులు, జ్యోతిష్కులు- నమ్మకాలు, అతీంద్రియ శక్తులు, శకునాలు, అక్కడ వాడకంలో ఉన్న భారతీయ ఆచారాలు, కుటుంబ వ్యవస్థల ముచ్చట్లు... చరిత్ర పరిశోధన నచ్చేవారు చదివి మురిసిపోవడంతో పాటు ఆశ్చర్యం ఝుట్కాలు పొందడం తథ్యం ఎటొచ్చి పుస్తకంలోని గ్రాంథిక భాష కొంతమందికి కొంతవరకు కొరకరానికొయ్యలా తోచవచ్చు. తెలుగు భాష ఎలా ఉన్నా లెస్సే అనే పాఠకులున్నంత వరకు ఎలాంటి చిక్కూ, ఇబ్బందులూ లేవు. వాడుక తెలుగు భాషకు అలవాటు పడ్డ పాఠకులు ఇబ్బంది అనుకోకుండా చదివితే అబ్బో! మనం కొలంబస్ కంటే గొప్ప కాదూ...! అనే భావం తప్పకుండా గిలిగింతలు కలిగి స్తుంది. పరిశోధనా ప్రక్రియలను నిశ్చితంగా గమనించాలి అనే దృష్టికోణాలనూ నేర్పుతుంది.

- డా॥ జె.పి.వైద్య

నిరాశపరిచిన "దిగంబర అంబరం"(నవల)

"దిగంబర అంబరం"(నవల)
రచన: జి. సత్యమూర్తి
పేజీలు :176, వెల : 60/-రూ,
ప్రతులకు :రచయిత, సూర్యోదయ పబ్లికేషన్స్,
సత్యమూర్తి స్ట్రీట్- వెదుర పాక - 533345. ఎ.పి
రాయవరం మండలం - తూ.గో. జిల్లా
విశాలాంధ్ర- నవోదయ షాపులు.

రచయిత సత్యమూర్తి తన శ్రీమతి శిరోమణికి ఈ నవల అంకితం ఇచ్చారు. చైతన్యం- పవిత్రతలు, పునరంకితం - ఎద లోయల నిదురించే, అధరగరళం- లాంటి నవలలు రాసిన రచయిత దేవత, చంటి, అభిలాష చాలెంజ్, బావగారు, పెదరాయుడు, కాంచన సీత, న్యాయంకోసం - మాతృదేవోభవ లాంటి చిత్రాలకు రచయిత పేరు పొందారు. దాదాపు 14 అధ్యాయాలుగా (భాగాలుగా) సాగిన ఈ 'దిగంబర అంబరం' బాపు ముఖచిత్రంతో ఆకట్టు'కొనే'లా పుస్తకాన్ని అందించారు. సినిమాలకు స్క్రీన్‌ప్లే, సంభాషణలు రాసిన రచయిత ఈ నవలలో కవితాత్మకంగా కవితా కావ్యంలా రాసారు. డా॥ పరచూరి గోపాలకృష్ణ "శుభాశంస"లో అన్నట్లుగా - రచయిత అలంకారి కతకు ఎంత ప్రాధాన్యమిచ్చాడో, ఆలోచనకు అంత అవకాశం ఇచ్చారు.

ఒకరి ప్రతిభ మరొకరి పేరున చలామణి కావడం (సిని) పరిశ్రమలో చాలా సాధారణంగా జరిగే దోపిడి... ఘోస్ట్ టెక్నీషియన్స్ చాలా మంది ఉంటారు. అలాగే సినీవినిలాకాశంలో తారల జీవితాలు... గాధలు... ఎన్నో అంశాలు... బైట ప్రపంచానికి అందనివి, తెలియనివి ఉంటాయి... బాల చందర్, విశ్వనాథ్, దాసరి, లాంటి దర్శకులు అలాంటి సినిమా వారి కథలు... చిత్రాలు తీసారు.

ప్రియదర్శిని నిరంజన్, సుందర మూర్తి భార్గవి, మాణిక్యల హరిప్రసాద్, తంగిరేల లాంటి వారి పాత్రలను రచయిత అద్భుతంగా మలిచారు. నవల మధ్యలో స్వామీజీ చెప్పే ఆంత్రాపాలజీ - యండమూరి మార్క్ కనిపించింది. పాత్రల్లో మందు కొడుతూ చూపుట భావ్యమా? సినిమా వాళ్ళంటే తాగుతారు. వ్యసనాలు కలిగి వుంటారు. అనే అభిప్రాయానికి ఈ నవల మరింత బలం కూర్చేలా వుంది. దాదాపు సగం పాత్రలు తాగుడు బ్యాక్ డ్రాప్‌తోనే సాగుతూ రాయడం బాగోలేదు... సినిమా హీరోయిన్ల బాధలు... గాధలు... వారి కష్టసుఖాలు... విషాదాలు శక్తివంతంగా అక్షరీకరిస్తే బాగుండేది.... చలన చిత్ర సీమలోని దిగ్గజాలతో రచయిత సత్యమూర్తి ఫొటోలు ప్రచురించారు. సినిమా కథలు... సినిమా వారి జీవితాలు.. తెలుసుకొనే యువ పాఠకులకు కొంతవరకు ఆనందాన్ని, అభిరుచిని ఈ అక్షర అంబరం అందిస్తుంది.

- తంగిరాల చక్రవర్తి

చాక్లెట్ ప్రపంచం

అదో చాక్లెట్ ప్రపంచం. అందులో అన్నీ చాక్లెట్ పోత పోసినట్టు వుంటాయి. జంతువులు, పక్షులు, క్రిములు, వస్తువులు, వాహనాలు, అందాల రాణుల కిరీటాలు... ఒకటేమిటి అన్నీ. మనకేమో చూస్తుంటే నోరూరిపోతుంటుందా! తినడానికి మాత్రం కుదరదు. మరి సింహం చాక్లెట్ నోరూరిస్తున్నా తినలేం కదా. అది మనల్ని చప్పడిస్తుందేమోనని భయం. చాక్లెట్ టీ జార్‌లో ఘుమఘుమలాడుతోన్న కాఫీ వంపుకుందామంటే... టీ వేడికి కెటిల్ ఎక్కడ కరిగిపోతుందోనని దిగులు. ఆఖరికి ఆమ్లెట్ వేసుకొందామని కోడిగుడ్డు పగలకొడితే చాక్లెట్ మయం. తమాషా ఏంటంటే.. ప్రాణాలు తోడేసే గన్ కూడా చాక్లెట్‌తో స్నానం చేసినదే. అయినా అలాంటి గన్‌లోంచి వచ్చిన గుళ్లు కూడా తియ్యగా వుంటాయికదా. ప్రాణాలు పోస్తాయేగానీ...తీస్తాయా అనిపిస్తోందా! గన్ విషయంలో ఇలా డిసైడైపోతే సింహం కూడా అలాంటిదే...వెనకా ముందూ చూడకుండా లాగించేయొచ్చు లొట్టలు వేసుకుంటూ.



కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీకూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకొని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫోటోను అతికించి పోస్ట్ చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలు చెప్పండి. వాళ్లకు కూడా కలం స్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే.

మరి మా అడ్రస్ కలంస్నేహం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

పేరు: తోట నందిని
చదువు: 8వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: శ్రీవిద్యాభారతి విద్యాలయం
లక్ష్యం: డాక్టర్ కావడం
హాబీలు: కథల పుస్తకాలు చదవడం
చిరునామా: తోట నందిని
డాటరాఫ్ పద్మచంద్రమౌళి
నంగునూరు, మెదక్.

పేరు: చెట్కూరి నితిన్
చదువు: 6వ తరగతి
వయస్సు: 11 సం॥
స్కూల్ : శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: టీవీ చూడడం
చిరునామా: చెట్కూరి నితిన్
సన్నాఫ్ ఆంజనేయులు
జాలపల్లి, మద్దూరు(పో), వరంగల్.

పేరు: పురుషోత్తం రెడ్డి
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూల్: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం : లాయర్ కావడం
హాబీలు: కథల పుస్తకాలు చదవడం
చిరునామా: పురుషోత్తం రెడ్డి
సన్నాఫ్ రాజిరెడ్డి
ఘనపూర్, నంగునూరు, మెదక్.

పేరు: ఎండపల్లి వంశీ
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: శ్రీవిద్యాభారతి విద్యాలయం
లక్ష్యం: లాయర్ కావడం
హాబీలు: పుస్తకాలు చదవడం
చిరునామా: ఎండపల్లి వంశీ
సన్నాఫ్ మాధవరెడ్డి
ఘనపూర్, నంగునూరు, మెదక్.

పేరు: కరెడ్ల ప్రవీణ్ కుమార్
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూల్: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం : లాయర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం, చదవడం
చిరునామా: కరెడ్ల ప్రవీణ్ కుమార్
సన్నాఫ్ లక్ష్మారెడ్డి
ఘనపూర్, నంగునూరు, మెదక్.

పేరు: బి. రజనీకాంత్
చదువు: 7వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం : లాయర్ కావడం
హాబీలు: క్రికెట్ ఆడడం,
చిరునామా: బి. రజనీకాంత్
సన్నాఫ్ బాల్‌రెడ్డి
ఘనపూర్, నంగునూరు, మెదక్.

పేరు: కె. మల్లేష్
చదువు: 6వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూ : శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం: పోలీస్ ఆఫీసర్ కావడం
హాబీలు: టీవీ చూడడం, క్రికెట్ ఆడడం
చిరునామా: కె. మల్లేష్
సన్నాఫ్ చంద్రమౌళి
నంగునూరు, మెదక్.

పేరు: ఎస్.వినయ్‌కుమార్
చదువు: 8వ తరగతి
వయస్సు: 12 సం॥
స్కూలు : జెడ్.పి.హెచ్.ఎస్
లక్ష్యం: టీచర్ కావడం
హాబీలు: స్టాంపులు సేకరించడం
చిరునామా: ఎస్.వినయ్‌కుమార్
సన్నాఫ్ రాములు
నంగునూరు, మెదక్.